జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 4 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 12 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.


అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం

# సూత్రధారుల్ని తేల్చేందుకు విచారణ కమిటీ



- మంత్రివర్గ సమావేశంలో అజెండా కాదని తిరుమల లడ్డూ కల్తీపై చర్చ
- 2022లో వైకాపా హయాంలో వచ్చిన సీఎఫ్‌టీఆర్ నివేదికను కావాలనే తొక్కిపెట్టారు
- కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు
- మూడున్నర గంటల పాటు మంత్రివర్గ సమావేశం
- సిట్ సమర్పించిన నివేదికలో పాత్రధారులపై మాత్రమే సిఫార్సు చేసిందన్న మంత్రివర్గం
- అసలు సూత్రధారుల్ని తేల్చేందుకు విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం



**అమరావతి**

అజెండా అంశాలను పక్కన పెట్టి తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. సమావేశం అనంతరం మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, పార్థసారథి, సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయి. తిరుమల లడ్డూలో వాడే నెయ్యిలో కల్తీ జరుగుతోందని తెలిసినా గత వైకాపా పాలకులు మౌనంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో వైకాపా హయాంలో వచ్చిన సీఎఫ్‌టీఆర్ నివేదికను కావాలనే తొక్కిపెట్టారని మండిపడ్డారు. నిబంధనలు సడలించి మరీ అక్రమాలకు గేట్లు తెరిచారని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా - మిగతా3లో



## ఈ ట్రేడ్‌డీల్‌తో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టం

- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై పీయూష్ గోయల్ వ్యాఖ్యలు
- ఆక్వా,టెక్స్‌టైల్స్ ఎగుమతిలో మనకు ఇబ్బందులున్నాయి
- వాణిజ్యం ఒప్పందం విషయాన్ని పార్లమెంట్‌లో చెప్పాలని చూశాం
- ఈలోపే ట్రేడ్ డీల్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విషం చిమ్మారు.
- వాణిజ్య ఒప్పందంతో ఏ వర్గానికి నష్టం జరగదు.
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ఎన్డీయే ఎంపీలకు ప్రధాని ట్రేడ్ డీల్ అంశం.



## నరేంద్ర మోదీపై ట్రంప్ ఒత్తిడి ఉంది

- వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ
- వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో రాజీపడ్డారన్న రాహుల్ గాంధీ
- నెలలుగా నిలిచిపోయిన ఒప్పందం అకస్మాత్తుగా ఎలా ఖరారైందని ప్రశ్న
- అంతా అయ్యాక ప్రతిష్ఠ మసకబారుతుందేమోనని మోదీ ఆందోళన చెందుతున్నారన్న రాహుల్



# నిబంధనలు పాటించాల్సిందే

- వాట్సాప్, మెటాలకు సుప్రీంకోర్టు హితవు
- భారత రాజ్యాంగాన్ని పాటించలేకపోతే, దేశం విడిచి వెళ్లిపోవాలి
- భారత ప్రజల గోప్యతా (ప్రైవసీ) హక్కును కాపాడే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాము రాజీపడేది లేదు
- దేశంలోని కోట్లాది పేద, నిరక్షరాస్య ప్రజలకు మీ ప్రైవసీ పాలసీలు అర్థమవుతాయా
- కొన్నిసార్లయితే తమలాంటి వ్యక్తులే ఆ పాలసీలను అర్థం చేసుకోలేక సతమతం అవుతుంటారు

# త్వరలో నంది అవార్డులు

మా ఏపీ ఆధ్వర్యంలో నిర్వహించిన షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సత్కారం

మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివద్ధికి సంబంధించి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏప్రిల్ నుండి ఇందుకోసం అవసరమైన కార్యాచరణను ప్రారంభిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ రెండవ బ్లాక్ లోని ఛాంబర్ లో మంత్రి కందుల దుర్గేష్ ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026 - మిగతా3లో



## ఎస్ఎఫ్‌డీఆర్ పరీక్ష విజయవంతం...

- భారత రక్షణ రంగంలో కీలక ముందడుగు
- ఎస్ఎఫ్‌డీఆర్ టెక్నాలజీని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీవో
- ఒడిశాలోని చాందీపూర్ తీరంలో జరిగిన ప్రయోగం
- సుదూర గగనతల క్షిపణుల అభివృద్ధికి మార్గం సుగమం
- ఈ టెక్నాలజీతో భారత్‌కు పెరగనున్న వ్యూహాత్మక బలం

## మద్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



అధిక ధరలకు మద్యం విక్రయిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు

దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలి

అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచన

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

# అమెరికా టారిఫ్ తగ్గింపు.. ఆక్వా రంగానికి ఊపు



- సముద్ర ఆహార ఎగుమతులు 15 శాతం పెరిగే అవకాశం
- రైతులు, మత్స్యకారులకు ఆదాయం పెరుగుతాయి
- ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం
- రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి**

అమెరికా ప్రభుత్వం భారతీయ సముద్ర ఆహార ఎగుమతులపై విధించిన టారిఫ్‌ను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి అభివద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం కింద ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల రాష్ట్రంలోని సముద్ర ఆహార ఎగుమతిదారులకు, ముఖ్యంగా ఆక్వా రంగానికి గణనీయమైన ఉపశమనం లభిస్తుందన్నారు. గతంలో 25 శాతం టారిఫ్‌కు అదనంగా శిక్షాత్మక టారిఫ్‌లతో కలిపి మొత్తం - మిగతా3లో



## లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత...

## 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు వేటు వేసిన ఇన్చార్జి స్పీకర్

ఛైర్ వైపు కాగితాలు విసిరి, సభకు అంతరాయం కలిగించారని ఆగ్రహం

చైనా సరిహద్దు వివాదంపై చర్చకు పట్టుబట్టిన రాహుల్ గాంధీ

మాజీ ఆర్మీ చీఫ్ నరవణే పుస్తక ప్రస్తావనపై సభలో వాగ్వాదం

# అరవ శ్రీధర్‌కు నిద్ర లేని రాత్రులు

**కడప :** జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విషయంలో బాధితులు ఎంత వరకైనా వెళ్లేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోంది. రోజుకొక వీడియోతో ఆయనకు నిద్ర లేకుండా చేస్తోంది. ఓవైపు అధికారికంగా విచారణ సాగుతున్న టైంలోనే ఇలా ఒక్కో వీడియోతో సంచలనం రేపుతోంది. ఆమె డీప్‌ఫేక్ వీడియోలతో అసత్య ఆరోపణలు చేస్తుందని ఎమ్మెల్యే వర్గం కవర్ చేస్తుంటే ఆమె మాత్రం తన వద్ద చాలా ఆధారాలు ఉన్నాయని చెబుతోంది. అందుకు తగ్గట్టుగానే వీడియోలు రిలీజ్ చేస్తోంది. తాజాగా అసెంబ్లీ నుంచి బాధితురాలికి వీడియో కాల్ చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీడియో వదిలారు బాధితురాలు. తాజాగా బయటపడిన వీడియో వివరాల ప్రకారం అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే అరవ శ్రీధర్ బాధితురాలితో వీడియో చాటింగ్ చేస్తున్నట్టు ఉంది. సభలో ప్రజా సమస్యలు లేవన్నట్టు అసెంబ్లీ ప్రాంగణం నుంచే మహిళకు వీడియో కాల్ చేసి అసభ్యకరమైన రీతిలో మాట్లాడటంపై వైసీపీతోపాటు నార్మల్ నెటిజన్లు ఆన్‌లైన్‌లో విమర్శలు చేస్తున్నారు. అసెంబ్లీ గౌరవ మర్యాదలు కాలరాస్తున్నారని మండిపడుతున్నారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా ఉన్న అరవ శ్రీధర్ తనను రేప్ చేసి ఐదు సార్లు అబార్షన్ అయ్యేలా చేశారని బాధితురాలు నాలుగు రోజుల క్రితం మీడియా ముందుకు వచ్చారు. తన అధికారాన్ని అడ్డంపెట్టుకొని తనను వేధింపులకు దిగారని ఆరోపించారు. దీనిపై పార్టీ పెద్దలకు, ప్రభుత్వ పెద్దలకు చెప్పినా ప్రయోజనం లేకుండా పోయిందని అందుకే మీడియా ముందుకు రావాల్సి వచ్చిందన్నారు. మీడియాతో మాట్లాడిన ఆమె తన వద్ద చాలా ఆధారాలు ఉన్నాయని చెప్పారు. తాను డబ్బుల కోసమే, లేకుండా ఎమ్మెల్యేను పెళ్లి చేసుకోవాలని ఉద్దేశంతో ఇదంతా చేయలేదని, తనకు న్యాయం జరగాలని ఆయనకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. తాను పాతిక కోట్లు డిమాండ్ చేసిందని అబద్దమని చెప్పారు. తన వెనుక వైసీపీ ఉందనే



ప్రచారాన్ని కూడా బాధితురాలు ఖండించారు. ఈ ఆరోపణలు వచ్చినప్పటి నుంచి శ్రీధర్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. తన తప్పు లేదని తనను బ్లాక్ మెయిల్ చేయడానికి సదరు మహిళ డీప్‌ఫేక్ వీడియోలతో పరువు తీస్తున్నారని ఆరోపించారు. కచ్చితంగా మహిళ అసలు రూపం తెలుస్తుందని అన్నారు. ఇంతలో జనసేన పార్టీ కూడా ఈ వివాదంపై స్పందించి విచారణకు కమిటీ వేసింది. వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. విచారణ పూర్తి అయ్యే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యేకు సూచించారు. అయితే ఈ వివాదం మొదలైనప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటమే కాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది

**రంగంలోకి హ్యూమన్ రైట్స్ కమిషన్**

వివాదం దుమారం రేపడంతో జనసేన పార్టీ అంతర్గత విచారణకు ఆదేశించింది. పార్టీ ఏర్పాటు చేసిన విచారణ కమిటీ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించిందని సమాచారం. ఇప్పటివరకు బయటకు వచ్చిన వీడియోలు, అందులో కనిపిస్తున్న అంశాలు, వాటి నిజానిజాలపై కమిటీ సమగ్రంగా పరిశీలన జరుపుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రక్రియలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో పాటు ఆరోపణలు చేసిన వీణను కూడా కమిటీ ప్రత్యక్షంగా కలసి వివరాలు తెలుసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ దర్యాప్తులో భాగంగా ఫిబ్రవరి తొలి వారంలో జనసేన అంతర్గత విచారణ కమిటీ రైల్వే కోడూరు ప్రాంతంలో పర్యటించనుందని సమాచారం. అక్కడ స్థానిక స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి, సంబంధిత వ్యక్తులతో మాట్లాడి ఒక నివేదిక సిద్ధం చేయనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆ నివేదిక ఆధారంగా పార్టీ క్రమశిక్షణ చర్యలు ఏవైనా ఉంటే తీసుకుంటామని స్పష్టంగా తెలియజేశారు. ఈ అంశంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే సమాచారం సేకరించారని, పూర్తి నివేదిక వచ్చిన తర్వాతే తదుపరి నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారం మరో కీలక దశకు చేరింది. వీణ తాజాగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ను ఆశ్రయించారు. తనపై లైంగిక దాడి జరిగిందని, పెళ్లి హామీతో మోసం చేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఈ ఫిర్యాదును ఆమె తరఫున న్యాయవాది ఆజాద్ దాఖలు చేశారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఈ ఫిర్యాదును స్వీకరించి విచారణకు అంగీకరించడంతో ఈ కేసు జాతీయ స్థాయిలోనూ దృష్టిని ఆకర్షిస్తోంది. అదే సమయంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ కూడా స్పందించారు. ఆమె వీణతో ఫోన్‌లో మాట్లాడి ప్రాథమిక సమాచారం సేకరించినట్లు తెలిపారు. ఈ ఘటనలో నిజాలు వెలికి తీసి బాధితురాలికి న్యాయం చేయడానికి కమిషన్ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ పరిణామాలన్నింటితో ఈ వ్యవహారం కేవలం రాజకీయ అంశంగా కాకుండా, చట్టపరమైన,మానవ హక్కుల కోణంలోనూ కీలకంగా మారింది. అంతర్గత పార్టీ విచారణ, జాతీయ మానవ హక్కుల కమిషన్ చర్యలు, మహిళా కమిషన్ స్పందన నేపథ్యంలో ఈ కేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయన్నది రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగా మారింది.

# ముద్రగడ దారెటు..

**కాకినాడ :** కాపు నాయకుడు అనగానే ముందుగా గుర్తుకు వచ్చే పేరు ముద్రగడ పద్మనాభం. కాపు సామాజిక వర్గం నుంచి ఎంతోమంది రాజకీయంగా ఎదిగినా, రిజర్వేషన్ ఉద్యమం ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నేతగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. అయితే ఆయన రాజకీయ ప్రస్థానం ఎప్పుడూ ఒకే దిశలో సాగలేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ఉద్యమ నాయకుడిగా ప్రజల్లో ఆదరణ పొందినప్ప టికీ, కొన్ని సందర్భాల్లో అదే సామాజిక వర్గానికి వ్యతిరేకంగా ఆయన వైఖరి కనిపించిందని రాజకీయ విశ్లేషకులు అంటారు. ఇటీవల జరిగిన 2024 ఎన్నికల్లో ఆయన ఇచ్చిన పిలుపును కాపు వర్గం పెద్దగా పట్టించుకోలేదన్న అభిప్రాయం వ్యక్తమైంది. ముఖ్యంగా జనసేన పార్టీ పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పవన్ కళ్యాణ్ ఓటమి కోసం ప్రయత్నించినా, ఆ ప్రయత్నాలు ఫలితాన్ని ఇవ్వలేకపోయా యి. ఎన్నికల ఫలితాల అనంతరం జగన్మోహన్ రెడ్డిను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పోరాడతానని ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. అయితే ఆ సమయంలోనే ఆయన అనారోగ్యానికి గురికావడంతో రాజకీయంగా చురుగ్గా ముందుకు సాగలేకపోయారు. ముద్రగడ రాజకీయ జీవితం ప్రారంభ దశలో ఎంపీగా, మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.



కానీ ఆ తర్వాత ఎమ్మెల్యేగా ఓడిపోవడం ఆయనను తీవ్రంగా కలచివేసిందని చెబుతారు. ఆ ఓటమి తరువాత తీసుకున్న కొన్ని నిర్ణయాలు రాజకీయంగా సరైనవి కాదన్న అభిప్రాయం ఉంది. ప్రస్తుతం వయసు పెరిగిపోవడం, ఆరోగ్య సమస్యలు ఉండటంతో తన కుమారుడికి రాజకీయ భవిష్యత్తు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారని సమాచారం. ఎన్నికలకు ముందు ఆయన జనసేనలో చేరతారని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. గౌరవం ఇస్తే పార్టీలో చేరేందుకు సిద్ధమని ఆయన సంకేతాలు పంపినట్టు అప్పట్లో వార్తలు వచ్చాయి. మొదట పవన్ సానుకూలంగా స్పందించినా, ఆ తర్వాత పరిస్థితులు మారడంతో ముద్రగడ మనస్తాపానికి గురయ్యారని అంటారు. అదే సమయంలో ఆయన తాడేపల్లి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కడ ఆయనకు గౌరవం లభించినప్పటికీ, పార్టీ భవిష్యత్తుపై అనేక అనుమానాలు నెలకొన్నాయి. ప్రస్తుతం గోదావరి జిల్లాల్లో పవన్ ప్రభావం కొనసాగుతుండటం, వైసీపీ బలహీనంగా కనిపించడంతో 2029 ఎన్నికల్లో ఆ పార్టీకి అవకాశాలు తక్కువేనన్న చర్చ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ముద్రగడ ఆలోచన మారుతున్నట్టు రాజకీయ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇటీవల టీడీపీకి చెందిన సీనియర్ నేత నిమ్మకాయల చినరాజప్ప తో ఆయన భేటీ కావడం మరింత ఆసక్తిని రేపింది. ఈ భేటీ మర్యాదపూర్వకమేనని చెప్పినా, దీని వెనుక రాజకీయ వ్యూహం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుమారుడి రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా ముద్రగడ కూటమి పార్టీల వైపు చూస్తున్నారన్న ప్రచారం బలపడుతోంది. గతంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఎదురైన నష్టాన్ని సరిదిద్దుకునే ప్రయత్నంగా దీనిని కొందరు భావిస్తున్నారు. అయితే ఈ ప్రచారంలో నిజం ఎంతుందో, ఆయన తదుపరి అడుగు ఏమిటో కాలమే నిర్ణయించాల్సి ఉంది.

# ఏఐ సిటీగా అమరావతి

**విజయవాడ :** రాజధాని అమరావతిని కేవలం పరిపాలనా కేంద్రంగా మాత్రమే కాకుండా జ్ఞానం, సాంకేతికతకు కేంద్రబిందువుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ ఆలోచన వెనుక రాష్ట్ర యువతకు ఆధునిక నైపుణ్యాలు అందించి, అధిక వేతన ఉద్యోగాలు సృష్టించాలనే దృఢ సంకల్పం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిని భవిష్యత్ నగరంగా అభివృద్ధి చేయాలనే దృష్టితో ఇప్పటికే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులో భాగంగా రాజధాని పరిధిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో క్వాంటం కంప్యూటింగ్ సౌకర్యాలు వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. దీనికి అనుబంధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విశ్వవిద్యాలయాన్ని వచ్చే నెల 19న ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అమరావతి పేరు వినగానే సాంకేతికత గుర్తుకొచ్చేలా నగరాన్ని తీర్చిదిద్దాలన్న ఆలోచనతో సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని అధికారులు చెబుతున్నారు. నగర నిర్మాణం నుంచి గుర్తింపు వరకు ప్రతీ అంశంలో టెక్నాలజీ కనిపించాలనే ఉద్దేశంతో అమరావతిని "ఏఐ సిటీ"గా నిలబెట్టాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నారు. ఈ దిశగా అమరావతి పేరుతోనే ఏఐ భావన ప్రతిబింబించేలా ప్రత్యేక లోగో రూపకల్పన చేయాలన్న ఆలోచన కూడా తీసుకొచ్చారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్విడియా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో వచ్చే రెండేళ్లలో రాష్ట్రానికి చెందిన దాదాపు పది వేల మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ రంగాల్లో శిక్షణ అందించనున్నారు. అంతేకాకుండా అమరావతిలో స్టార్టప్



సంస్కృతిని ప్రోత్సహించేలా అవసరమైన మద్దతు కూడా ఈ విశ్వవిద్యాలయం ద్వారా లభించనుందని చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ విప్లవం వేగంగా విస్తరిస్తోంది. అమెరికా తర్వాత ఎక్కువ సంఖ్యలో ఏఐ నైపుణ్యం కలిగిన యువత భారత్‌లోనే ఉన్నారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితిని అవకాశంగా మలుచుకుని, రాష్ట్రాన్ని కేవలం సేవలు అందించే స్థాయిలో కాకుండా, సాంకేతికతను సృష్టించే స్థాయికి తీసుకెళ్లాలన్నది ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది. గతంలో హైదరాబాద్ ను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసిన అనుభవం ఉన్న చంద్రబాబు, ఇప్పుడు అమరావతిని గ్లోబల్ డిజిటల్ రాజధానిగా మార్చాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. రాబోయే దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఏఐ చుట్టూనే తిరుగుతుందని భావిస్తున్న నేపథ్యంలో, ప్రతి కుటుంబం నుంచి ఒక ఏఐ నిపుణుడు తయారవ్వాలన్న లక్ష్యంతో ప్రణాళికలు రచిస్తున్నారని చెబుతున్నారు. ఈ ప్రయత్నాల ద్వారా మధ్యతరగతి ఆదాయాలు పెరగడమే కాకుండా, రాష్ట్రం భవిష్యత్ తరాలకు బలమైన సాంకేతిక పునాది వేయనుందని ప్రభుత్వ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం
## సూత్రధారుల్ని తేల్చేందుకు విచారణ కమిటీ

-మొదటిపేజీ తరువాయి

తప్పు చేసినందున రిపోర్టులో ఉన్నవారందరికీ నేరంలో భాగం ఉందని అభిప్రాయపడ్డారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించినట్టు చెప్పారు. తిరుమలలో ఇన్ని తప్పులు జరుగుతుంటే గత ప్రభుత్వ పెద్దలు ఎందుకు మౌనంగా ఉన్నారని పయ్యావుల ప్రశ్నించారు. ఈ తప్పుల్లో వారు భాగస్వాములుగా ఉన్నారని ఆధారాలు చెబుతున్నాయన్నారు. "సీఎఫ్‌టీఆర్‌ఐ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నివేదిక సూచనల మేరకు చర్యలు తీసుకోని వారిని ఏమనాలి?కల్తీ నిర్ధారణ పరీక్ష వద్దనగానే సడలింపు ఇవ్వటం నేరాన్ని ప్రోత్సహించటమే. ఏ నేపథ్యంలో సీఎం చంద్రబాబు మాట్లాడారో గ్రహించాలి. లడ్డూల్లో కొబ్బరి, పందికొవ్వు, పామాయిల్, ఫిష్ ఆయిల్ ఉన్నట్టు ఎన్‌డీడీబీ నివేదిక ఇచ్చింది. ల్యాబ్ నివేదికలోని సమాచారం ప్రకారమే సీఎం మాట్లాడారు. తెలిసిన వాస్తవాలను సీఎం ప్రజల ముందు పెట్టాలా? వద్దా? తితిదే ప్రక్షాళనలో భాగంగా ఈవోగా శ్యామలరావును నియమించారు. నమూనాలను సీఎఫ్‌టీఆర్‌ఐకి అప్పటి ఈవో పంపించారు. 2022లో నివేదిక ఇస్తే దాన్ని సరిచేయకుండా ముందుకెళ్లారు. పాలసేకరణలో 3 నిబంధనలు పెట్టారు. 4 లక్షల లీటర్ల పాలు సేకరించే సంస్థగా ఉండాలని నిబంధన ఉంది. సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న భోలే బాబా డెయిరీకి వెళ్లారు. నకిలీ పత్రాలతో టెండర్లలో పాల్గొన్నారని తెలిసినా మౌనం వహించారు. చుక్కపాలు లేకుండా నెయ్యి చేయడంపై ప్రజల్లో చర్చ జరగాలి. నేరంలో భాగస్వాములపై చర్యలు తీసుకునేందుకే విచారణ కమిషన్. బ్రిటీష్ పాలకులు, నిజాం కూడా తిరుమల వ్యవస్థలోకి చొరబడలేదు" అని పయ్యావుల అన్నారు. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో పారదర్శత కోసమే ప్రభుత్వ ప్రయత్నం తప్ప.. రాజకీయ కోణం ఇందులో లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తిరుమల శ్రీవారి పవిత్రత కాపాడే ప్రయత్నమే కూటమి ప్రభుత్వం చేస్తోందన్నారు. తిరుమల లడ్డూలో కల్తీని వైకాపా సమర్థిస్తోందా అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నించారు. 250కోట్ల అవినీతి కోసం భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని మండిపడ్డారు.

## మద్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లాతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి ఈ తరహా ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఫిర్యాదులను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. దీని వల్ల ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుందన్నారు. మద్యం విక్రయాల వ్యవహారంలో దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని వెల్లడించారు. ఎక్సైజ్ అధికారులు నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, అధిక ధరలకు విక్రయాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు

## త్వరలో నంది అవార్డులు

-మొదటిపేజీ తరువాయి

పోటీల్లో గెలుపొందిన విజేతలను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక స్పృహతో లఘు చిత్రాలు రూపొందించిన యువ దర్శకులు, సాంకేతిక నిపుణులు, నటీనటులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఏపీ చలన చిత్ర పరిశ్రమ అభివద్ధిలో భాగంగా జనవరి 11న రాష్ట్రస్థాయిలో ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా ప్రతిష్టాత్మకంగా 'మాఏపి' ఆధ్వర్యంలో తెనాలిలో ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026 ను విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోటీల నిర్వాహకుడు,మాఏపీ వ్యవస్థాపకులు, సినీదర్శకులు దిలీప్ రాజా కషిని కొనియాడారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాల నిర్వహణపై ప్రకటన చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ హైదరాబాద్‌కు ధీటుగా అమరావతిని సినిమా రంగానికి కేంద్రబిందువుగా మార్చాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. సామాజిక చైతన్యంతో కూడినటువంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన దర్శకులు దిలీప్ రాజా ఏపీలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివద్ధి చేయాలని నిరంతరం తపిస్తున్నారని అన్నారు. సినిమా రంగం అభివద్ధికి ఏపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేవలం ఆంధ్ర ప్రదేశ్ లోని ఔత్సాహిక కళాకారులను మాత్రమే ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 203 షార్ట్ ఫిల్మ్ ఎంట్రీలురాగా 2 వేల మంది నటీనటులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నానికి చెందిన చంద్రశేఖర్ శకునాల తీసిన ' మహావక్షం' ప్రథమ బహుమతిని పొందగా శ్రీకాకుళంకు చెందిన శ్రీనివాసరావు 'సింహాద్రి అప్పన్న' ద్వితీయ బహుతిని, పాలకొల్లుకు చెందిన నవీన్ కుమార్ ' అబద్దం వర్సెస్ నిజం' తతీయ బహుమతిని పొందింది. ఈ సందర్భంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు లక్ష రూపాయల నగదును అందించారు. ఉత్తమ నటిగా సుజిత( మనం), ఉత్తమ కేరెక్టర్ నటిగా సాయి ప్రకర్ష ( అబద్దం వర్సెస్ నిజం) నటుడు పవన్ శర్మ( మన్నుమిన్ను) బాలనటి హర్షతున్నీసా,యంగ్ టాలెంట్ రిత్విక్ రెడ్డి (అస్త్ర) త్రివిక్రమ్ (డెబ్యూ డైరెక్టరు ) విలన్ మీసాల భాస్కర్,తెలుగు స్క్రిప్ట్ పరిశీలకులు మంజులూరి లక్ష్మీపతి మాస్టర్, జగదీష్,దర్శకత్వం నరేష్ దోనె తదితరులను సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్ సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా దర్శకులు దిలీప్ రాజా మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే ఏపీ యువత అద్భుతాలు సష్టించగలరని, ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. మరింత ప్రోత్సాహం అందిస్తే ఎవరెస్ట్ నైనా ఎక్కగలమనే దఢ సంకల్పాన్ని విజేతల్లో నింపామని దిలీప్ రాజా పేర్కొన్నారు.

## అమెరికా టారిఫ్ తగ్గింపు..
## ఆక్వా రంగానికి ఊపు


-మొదటిపేజీ తరువాయి



5058 శాతం వరకు టారిఫ్ భారం పడటంతో, 2025 ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో అమెరికాకు భారతదేశం నుంచి జరిగే సముద్ర ఆహార ఎగుమతులు పరిమాణంలో సుమారు 15 శాతం తగ్గి 2.01 లక్షల మెట్రిక్ టన్నులకు, విలువలో 6.3 శాతం తగ్గి 1.72 బిలియన్ అమెరికన్ డాలర్లకు పడిపోయాయని గుర్తు చేశారు. ముఖ్యంగా అమెరికాకు ప్రధానంగా ఎగుమతి అయ్యే ఫ్రోజెన్ ష్రింప్ ఈ పరిస్థితి వల్ల తీవ్రంగా ప్రభావితమైందన్నారు. టారిఫ్‌ను 18 శాతానికి తగ్గించడంతో అమెరికా మార్కెట్‌లో భారతీయ సముద్ర ఆహార ఉత్పత్తుల పోటీ సామర్థ్యం గణనీయంగా మెరుగుపడిందని, నిలిచిపోయిన కొత్త ఎగుమతి ఆర్డర్లు తిరిగి ప్రారంభమవుతూ, బాండెడ్ గోదాముల్లో నిల్వ ఉన్న సరుకును విడుదల చేయడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. రాబోయే నెలల్లో అమెరికాకు సముద్ర ఆహార ఎగుమతులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, 202526 రెండో అర్ధభాగంలో ఎగుమతులు టారిఫ్‌కు ముందు ఉన్న స్థాయికి చేరుకునే అవకాశముందని చెప్పారు. ఈ పరిణామంతో సముద్ర ఆహార ప్రాసెసింగ్ రంగంలోని లాభ మార్జిన్లు కూడా మెరుగవుతాయని, అధిక టారిఫ్ కాలంలో 55.5 శాతానికి తగ్గిన ప్రాసెసర్ల మార్జిన్లు టారిఫ్ తగ్గింపు అనంతరం తిరిగి 78 శాతం స్థాయికి చేరే అవకాశముందన్నారు. కేంద్ర బడ్జెట్ 2026లో సముద్ర ఆహార ప్రాసెసింగ్‌కు అవసరమైన ఇన్‌పుట్స్‌పై కల్పించిన డ్యూటీ రాయితీలు ఈ రంగానికి అదనపు మద్దతును అందించనున్నాయని తెలిపారు. అమెరికా మార్కెట్ పునరుద్ధరణతో పాటు యూరోపియన్ యూనియన్, చైనా, వియత్నాం, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి అమెరికేతర మార్కెట్లకు భారతీయ సముద్ర ఆహార ఎగుమతులు కూడా స్థిరంగా కొనసాగుతున్నాయని, 202526 ప్రారంభంలో ష్రింప్ ఎగుమతుల్లో అమెరికేతర మార్కెట్ల వాటా సుమారు 57 శాతానికి చేరడం మార్కెట్ విభిన్నీకరణకు నిదర్శనమని అన్నారు.

## గత సైకో వైసీపీ ప్రభుత్వం లో రైతులు పాస్ పుస్తకాలపై జగన్ రెడ్డి పబ్లిసిటీ పిచ్చి తో తన బొమ్మలతో వందల కోట్లు ప్రభుత్వ ధనం నాశనం చేశాడు

--ఎమ్మెల్యే కూన రవికుమార్



లోద్దల కాగితపల్లి గ్రామంలో భూమి యాజమాన్య హక్కుపత్రం-- రాజ ముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్ గారు

ఆముదాలవలస నియోజకవర్గంలోని సరుబుజ్జిలి మండలం లోద్దల కాగితపల్లి గ్రామంలో భూమి యాజమాన్యపు హక్కులు కల్పిస్తూ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస గౌరవ శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ శ్రీ కూన రవికుమార్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన రైతులకు భూమి యాజమాన్యపు హక్కు పత్రాలు, పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ గారు మాట్లాడుతూ, రైతుకు భూమిపై స్పష్టమైన హక్కు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. భూమి సంబంధిత సమస్యల వల్ల సంవత్సరాల తరబడి రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులకు ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు శాశ్వత పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. రైతు చేతిలో పాస్ పుస్తకం ఉంటే బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వశీలో భూ సర్వే సరిగ్గా జరగకపోవడం వలన భూ వివాదాలు, రికార్డుల లోపాల వల్ల అనేక మంది రైతులు నష్టపోయారని, వాటిని సరిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం పారదర్శకంగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. భూమి హక్కులు కేవలం పత్రాలు కాదు -- రైతుకు భరోసా, భవిష్యత్తుకు భద్రత అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యం గారు మండల అధ్యక్షులు అంబాలా రాంబాబు గారు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ భూమిపై స్పష్టమైన హక్కులు కల్పించినందుకు ఎమ్మెల్యే కూన రవికుమార్ గారికి , ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులు అధైర్య పడవద్దు ప్రతి ఒక్కరికి యూరియా అందిస్తాం: రవీంద్రారెడ్డి




**గోపవరం ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్)** యూరియా అందుబాటులో ఉందని రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ. బద్వేల్ నియోజకవర్గంలో ప్రతి రైతు సేవా కేంద్రానికి యూరియా అందుతుందని ప్రతి ఒక్క రైతుకు సరిపడా యూరియా అందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. కావున రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. రంపాడు రైతు సేవ కేంద్రం వద్ద రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారనే విషయం మా దృష్టికి వచ్చిందన్నారు. కలసపాడు మండలం రంపాడు పంచాయితీ రైతు సేవా కేంద్రం లో 350 బస్తాల యూరియా అందుబాటులో ఉందన్నారు. బుధవారం 350 బస్తాలు వస్తాయని తెలిపారు. మండలానికి కావాల్సిన అంత యూరియా అందుబాటులో ఉందన్నారు. రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు .రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆయనతోపాటు కాశినాయన మండల టిడిపి నాయకుడు పోలిరెడ్డి రైతులు పాల్గొన్నారు

## గ్రూప్ 2 లో ఉద్యోగాలు పొందిన నలుగురుని సన్మానించిన ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి న్యూస్:** ఆళ్లగడ్డ తా లూకాలో గ్రూప్ 2లో ఆణిముత్యాలుగా నిలిచిన న లుగురిని మరియు వారి ఫ్యామిలీ సభ్యులను ఎ మ్మెల్యే భూమా అఖిలప్రియ సన్మానించడం జరిగి ంది .అనంతరం వారితో మాట్లాడుతూ ఎలా సక్సెస్ అ య్యారు రాబోయే రోజుల్లో ఇంకా సక్సెస్ అవ్వాలని, మీ అందరినీ ఆదర్శంగా తీసుకొని ఇంకా ఎం తోమంది ఆళ్లగడ్డ తాలూకా యువతీ యువకులు మం చి ఉద్యోగాలకు రావాలని అఖిల ప్రియ తెలిపారు.

## కేశఖండన మహోత్సవానికి హాజరైన టిడిపి యువ నాయకుడు భూమా జగత్



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణం దొమ్మరి కాలనీకి చెందిన భూమా కుటుంబ వీరాభిమాని భూపతి రాజు కుమారుడి కేశఖండన మహోత్సవ కార్యక్రమానికి దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో వెలసిన శ్రీ మూల పెద్దమ్మతల్లి గుడిలో ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి దర్శించుకోవడం జరిగింది. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి తెలుసుకొని త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీల్లో సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడి సత్తా

### అద్భుత ప్రతిభ కనబర్చి రజత పతకం కైవసం చేసుకున్న మహంతి వెంకటకృష్ణాజీ

### శిక్షణే గెలుపుకు సోపానం - కోచ్ జి.వి.రామిరెడ్డి మార్గదర్శకత్వంతో ఘన విజయం

### కృష్ణాజీకి వెల్లువెత్తిన అభినందనలు




**ఎటపాక, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ వేదికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భద్రాచలం పట్టణానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు మహంతి వెంకటకృష్ణాజీ అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విషయాన్ని భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.వి. రామిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రజత పతకం సాధించిన కృష్ణాజీ గతంలో జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పలుమార్లు తన ప్రతిభను నిరూపించుకున్నారని కోచ్ రామి రెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా కృష్ణాజీ మాట్లాడు తూ.. కోచ్ జి.వి. రామిరెడ్డి అందించిన కఠిన శిక్షణ, మార్గదర్శకత్వం, మెళకువల వలనే ఈ విజయం సాధ్యమైందని పేర్కొంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో పతకం సాధించి భద్రాచలం పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టిన కృష్ణాజీని పలువురు ప్రముఖులు అభినందించారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో వి. మల్లేష్ తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు ,భోగాల శ్రీనివాస్ రెడ్డి భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, జి.వి. రామిరెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్, గుగులోతు శోభన్ నాయక్ జాయింట్ సెక్రెటరీ,డి.వి.శంకరరావు నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ వీరితో పాటు పట్టణ ప్రముఖులు,రాజకీయ నాయకులు,వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు మరియు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు కృష్ణాజీకి శుభాకాంక్షలు తెలిపారు.

## అహోబిల బ్రహ్మోత్సవాల గురించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశ కార్యక్రమం



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి న్యూస్:** అహోబిల శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 21 నుండి మార్చి 7 వరకు జరగబోయే బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖల అధికారులతో మొదటి రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని, ముఖ్యంగా మహిళలకు స్నానపు గదులు, భోజన సదుపాయం మరియు ముఖ్యంగా అంబులెన్స్ సదుపాయం అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. అహోబిలం బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ అన్న మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మఠం తరపున ఆహ్వానించడం జరుగుతుందని, ఇంకా ఎందరో ముఖ్య అధికారులను ఆహ్వానించడం జరుగుతుంది అని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకుంటామని ప్రతి ఒక్కరూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలియజేశారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తరపున కలంకారి వారితో శాలువాపై నరసింహస్వామి పెయింటింగ్ వేపించి అహోబిలంకు వచ్చిన ముఖ్య నాయకులకు శాలువాతో సన్మానించి మరియు ఆళ్లగడ్డలోని శిల్పా కళాకారుల చేతులమీదుగా శిల్పాలను ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం అహోబిలంలో నూతనంగా నిర్మించబోతున్న రామాలయం భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అహోబిల దేవాలయ సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు, పార్టీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 5 తేదీన చలో పోతిరెడ్డి పాడుపోస్టర్ విడుదల చేసిన వైసీపీ మాజీ ఏమ్మెల్యే రామిరెడ్డి




**కోవెలకుంట్ల ఫిబ్రవరి =3 ప్రజా జ్యోతి :** బనగానపల్లె నియోజకవర్గంలోని కార్యాలయంలో మంగ్గలవారం ఈనెల 5 న చలో పోతిరెడ్డిపాడు పోస్టర్ విడుదల చెశారు వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన పిలుపుమేరకుఈనెల 5వ తేదీన చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమం....బనగానపల్లె పట్టణ వైయస్సార్ పార్టీ కార్యాలయం నందు చలో పోతిరెడ్డిపాడు పోస్టర్ ను విడుదల చేసిన బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి గారు...పాల్గొన్న సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, బివి నాగార్జున రెడ్డి, డి చిన్నబాబు, చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి,శ్రీనివాస నాయక్, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, గులాంనబీ రఘు రెడ్డి, గుంజల పాడు సేనా రెడ్డి, రామసుబ్బారెడ్డి, పలుకూరు జన్జన్న , తదితరులు.....ఓటుకు నోటు కోసమే రాయలసీమ ప్రాంతాన్ని తాకట్టు పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.....తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి.....రాయలసీమ ప్రాంతానికి ఇంత అన్యాయం జరుగుతుంటే....రాయలసీమ ప్రాంత మంత్రులు ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపడం లేదు....800 అడుగుల నుంచే కృష్ణా జలాలను విద్యుత్ పేరుతో తరలిస్తున్న తెలంగాణ ప్రభుత్వం.....రాయలసీమ ప్రాంత అన్యాయాన్ని గుర్తించి 800 అడుగుల వద్దనే రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిన నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు.....3000 కోట్ల రూపాయలతో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిన అపర భగీరథుడు నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు.....80% పనులు పూర్తి చేసిన నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు....కేవలం 20 శాతం పనులను కూడా పూర్తి చేయలేని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం....రాయలసీమ ప్రాంత అన్యాయం గురించి.....వైఎస్ఆర్సిపి పార్టీ ఉద్యమం ద్వారా ప్రజల్లోకి వెళతాం....పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా పోతిరెడ్డిపాడు కు వెళ్లి తీరుతాం....రాయలసీమ ప్రాంత ప్రయోజనాల కోసం వైఎస్ఆర్సిపి తరుపున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం....

## నూర్ బాషా దూదేకులకు నామినేటెడ్ పోస్టులు కేటాయించాలి

నూర్ భాషా దూదేకుల సంఘం మండలాధ్యక్షులు టి పి సాయిబేష్ .



**హోళగుంద, ఫిబ్రవరి 03, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆలూరు తాలూకాలో నూర్ బాషా దూదేకుల సామాజిక వర్గానికి చెందిన వారికి టిడిపి నామినేటెడ్ పదవులు కేటాయించాలని నూర్ భాషా దూదేకుల సంఘం మండలాధ్యక్షులు టి పి సాయిబేష్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆలూరు నియోజకవర్గంలో ఆరు మండలాలలో సుమారు 32,000 మంది నూర్ బాషా దూదేకుల సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయని, అలాంటి నూర్ బాషా దూదేకులకు ఏ ఒక్కరికి కూడా టిడిపి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను ఇవ్వలేదని అన్నారుఇప్పటికైనా స్పందించి టిడిపి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులలో తమను గుర్తించాలని ఆయన అన్నారు.

## శనగ కోత యంత్రాలకు బలేగిరాకీ




**కోవెలకుంట్ల ఫిబ్రవరి= 3 (ప్రజా జ్యోతి ):** కోవెలకుంట్ల డివిజన్ లో సాగు చేసిన శనగ పంట కోతకు రావడంతో రైతులు శనగ కోత యంత్రాలతో పనులు చేయిస్తూన్నారు కోవెలకుంట్ల డివిజన్ వ్యాప్తంగా సుమారు 30 వేల ఎకరాలకు పైబడి శనగ సాగైందని వ్యవసాయ అధికారులు అంచ్చన తెలిపారు పంటకోత కొచేందుకు కూలీలు దొరక్క పోవడంతో రైతులు అడ్వాన్సులు చెల్లించి యంత్రాల కోసం వేచి చూస్తున్నారు కోవెలకుంట్ల డివిజన్ లో సుమారు 150 యంత్రాలు శనగ పంటను నూర్పిడి చేస్తున్నారు అలాగే మరళ త్వరలోనే వరిపంట కూడ రెడీగా ఉన్నందున ఎక్కువ మంది వరిపంట పై శర్ద చూపుతున్నారు రోజుకు కూలీకి 500 వందలు చెల్లించిన శనగ కోతకు కూలీలు దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీంతో రైతులు యంత్రాలకు గంటకు 3.వేలనుండి 4 వేలవరకు చెల్లించి శనగ పంటను కొయిస్తూన్నారు

## మాజీ మంత్రుల ఇండ్లపై దాడులు చేయడం అమానుషం



**హోళగుంద, ఫిబ్రవరి 03, ప్రజా జ్యోతి న్యూస్ –** మాజీ మంత్రులు అంబటి రాంబాబు జోగి రమేష్ ఇండ్లపైన దాడులు చేయడం అమానుషమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.కె.గిరి అన్నారు. హోళగుంద మండల ఎల్లార్తి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తుందనీ మాజీ మంత్రులు అంబటి రాంబాబు జోగి రమేష్ ఇండ్లపైన టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి దగ్గరుండి దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రములో శాంతి భద్రత గాలిలో వదిలేశారన్నారు. రాబోయే రోజుల్లో 2029 సంవత్సరంలో ఖచ్చితంగా జగనన్న ముఖ్యమంత్రి అవుతారని,ఎవరు ఏమి చేశారు వడ్డీతో సహా జగనన్న తిరిగి చెలిస్తారని అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యంగం పక్కన పెట్టి అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌనేష్ శంభు రవి మియా పాల్గొన్నారు

## కల్వర్టుపై రక్షణ గోడ నిర్మించండి సార్






**కోవెలకుంట్ల పిబ్రవరి = 3 (ప్రజా జ్యోతి) :** దొర్నిపాడు మం డలంలోని క్రిష్టిపా డు.కం పమల్ల హరీవరం ప్రధానరహ దారిలో క్రిష్టిపాడు గార్ధివంక్క కల్వర్టుపైరక్షణ గోడ నిర్మించలని ప్రజలు కోరుతు న్నారు కల్వర్టుకు ఇరువైపుల రక్షణగోడలులేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుం ట్టున్నాయని వాహనచోధకులు ప్రయానికులు ఆధోలన చెందుతున్నారు ఈకల్వర్టును సమాంతరంగా ఏర్పాటుచేశారు ధోర్నిపాడు కేసికెనాల్ నుండినిత్యంనీరుపారుతుఉంట్టుంది వర్షంపడితే కల్వర్టు పైనీరుచేరి పారుతుండడంతో వహనధోధకులకు రోడువెడల్పుఅంత్తు పట్టకతరుచు ప్రమాదాలు బారినపడుతుఉన్నారు ఇదివరకు వరిగడ్డి ట్రాక్టర్లు శనగ ట్రాక్టర్లు ధారిపైనీరు ప్రవహిస్తుఉండడంతో రోడ్డును అఛనవెయలేక దింతో ట్రాక్టర్లు బైకులు అటోలు వంక్కలో పడిపోతున్నాయి ఇలాంట్టి సంఘటనలు పునరావరుతంకాకుండ్డ కల్వర్టుకు ఇరువైపుల రక్షణ గోడలు ఏర్పాటు చయలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు


# నాయకుల మధ్య సవాళ్ళతో.. కార్యకర్తల లారా.. ఎన్నాళ్ళు సమిధలవుతారు..!!

## పలువురు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం..!!

**జి.కొండూరు:( ఫిబ్రవరి 03,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎవరికైనా పార్టీ పైన... నాయకుల పైన అభిమానం ఉండవచ్చు.ప్రేమ ఉండవచ్చు.కానీ పిచ్చి మాత్రం ఉండకూడదు.పిచ్చి ఎందుకు ఉండకూడదు అంటే... ఆ పిచ్చి వల్లనే నేడు అనేకమంది కార్యకర్తలు బలి పశువులవుతున్నారు.ప్రతిపక్ష పార్టీ...అధికార పార్టీ అని తేడా లేకుండా,ఆయా కార్యకర్తలే సమిధలవుతున్నారు.పలు రకాల కేసుల్లో ఇరుక్కుని,జైల్లో జీవితం గడుపుతూ... కోర్టులు చుట్టూ తిరుగుతున్నారని చెప్పవచ్చు. ఇంట్లో తల్లిదండ్రులను చూడలేని వ్యక్తులు,భార్య, పిల్లలకు పట్టెడు అన్నం పెట్టలేని కొందరు యువకులు పార్టీ మీద పిచ్చితో,నాయకుడు పై ఉన్న పిచ్చితో,ఒక బిర్యానీ కోసం...ఒక కోటర్ కోసం నాయకులు చెప్పిన మాటలు వింటూ.... నాయకులు మధ్య గొడవల్లో పాల్గొంటూ, పలు కేసుల్లో ఇరుక్కుంటూ స్టేషన్లో రౌడీషీటర్ గా పేరు నమోదు చేయించుకుంటూ,కొందరు యువకులు నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పవచ్చు. సహజంగా నాయకులు అధికార పార్టీలో ఉంటే, ప్రతిపక్ష పార్టీ నేతలపై విరుచుకుపడుతూ...సోషల్ మీడియాలో ,ప్రెస్ మీట్ ల ద్వారా బండ బూతులు తిడుతూ,తన ఒక మంత్రి అనే విషయాన్ని మరిచి ప్రతిపక్ష పార్టీ మాజీ మంత్రులను,మాజీ ముఖ్యమంత్రి ని సైతం సిగ్గు లేకుండా బండ బూతులు తిడతూ సమాజం తలదించుకునే విధంగా ప్రతిపక్ష పార్టీ నేతలు తిడుతూ ఉంటారు. అలాగే ప్రతిపక్షం వారు కూడా అధికారంలో వచ్చిన తర్వాత నిన్నటిదాకా అధికారంలో ఉండి,ప్రతిపక్షం అయిన నాయకులను అధికార పార్టీ నేతలు ప్రతిపక్ష పార్టీ నేతలను సోషల్ మీడియాలో...ప్రెస్ మీట్ ల ద్వారా దుమ్మెత్తి పోస్తూ...కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటారు. సహజంగా నాయకుడు అనే వాడు ఎలా ఉండాలి..!! నాయకుని లక్షణాలు ఏమిటి..!!ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఎలా వ్యవహరించాలి..!! అనే విషయాలను పక్కన పెట్టి విమర్శలు చేసుకుంటూ,ఒకరిపై ఒకరు దాడులు జరుపుకుంటూ,ఈ నాయకులు సామాన్య కార్యకర్తలను బలిపశువులు చేస్తున్నారనీ అనడంలో సందేహం



లేదు....!!ప్రతిపక్ష పార్టీ నాయకుడు మాట్లాడాల్సింది ప్రధానంగా ఎన్నికల ముందు ప్రజలకు ఏ వాగ్దానాలు చేశావు..! అధికారంలోకి వచ్చాక ఆ వాగ్దానాలు పూర్తి చేసేవా..? లేదా...?ఎందుకు చేయలేదు..?అని ప్రజలతో కలిసి ఆందోళన పోరాటాలను చేయవలసింది పోయి,వ్యక్తిగత విమర్శలు చేసుకుంటూ రాజకీయాలను అభాసుపాలు



చేస్తున్నారు.అధికారంలో లేని ఒక నాయకుడు అధికారంలో ఉన్న నాయకుని తో నీకు దమ్ముంటే పలానా సెంటర్ కి “రా” అన్ని విషయాలు అక్కడే తెల్చుకుందామంటూ...!సవాల్ విసురుతాడు. దీంతో అధికారంలో ఉన్న మరొక నాయకుడు నాకు దమ్ము లేదంటావా..!! మీ ఇంటికి వస్తా ..!!నీ సెంటర్ కి వస్తా...!దమ్ముంటే “రా” అని ప్రతి సవాల్ విసురుతాడు.కానీ సమయానికి పోలీసులు ఇద్దరిని రానీయకుండా ముందస్తు అరెస్టులు చేస్తారు.కానీ పార్టీ మీద....నాయకుడి మీద అతిపిచ్చి ఉన్న కొందరు కార్యకర్తలు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ చెందిన కార్యకర్తలు ఆ సెంటర్ కు చేరుకుంటారు.నాయకులు రాలేదని తెలియడంతో కార్యకర్తలు రెచ్చిపోయి ఒకరి పై,ఒకరు కర్రలతో, రాళ్లతో కొట్టుకుంటారు.చివరికి ఇళ్లను సైతం ధ్వంసం చేస్తూ...కారు అద్దాలను పగలకొట్టి, ఇంటి అద్దాలను పగలకొట్టి చివరికి తలకాయలు పగల కొట్టుకుంటారు.చివరికి పోలీసులు వచ్చి ఇరు పార్టీ కార్యకర్తల పై కేసులు నమోదు చేసి కార్యకర్తలను జైలుకు పంపుతారు.ఈ తరణంలో సవాళ్లు విసురుకున్న నాయకులు మాత్రం ఏసీ గదుల్లో కూర్చొని జరిగిన గొడవలను ప్రశాంతంగా టీవీల్లో చూస్తూ... తిలకిస్తూ ఉంటారు. ఇప్పటికైనా కార్యకర్తల సమన్వయం పాటించి ఆలోచనతో ఉండాలని ఆశిద్దాం...!!నిండు జీవితాలను నాయకుల పై పిచ్చి ప్రేమతో బలి చేసుకోవద్దని కోరుకుందాం...!!

# కూటమి ప్రభుత్వంలో మన రాయలసీమ రతనాల సీమగా మారింది

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వంలో మన రాయలసీమ రతనాల సీమగా మారిందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు మండలం జి కొట్టాల గ్రామం మరియు పాత చెరువు గ్రామా లలో హంద్రీనీవా జలాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ చివరి వరకు కుప్పం వరకు హంద్రీ నీవా జలాలను తీసుకెళ్లడం మనం దరికీ తెలిసిన విషయమే అని కేవలం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ఆలోచించి హంద్రీ నివాజలా లతో రాయలసీమను రతనాల సీమగా మార్చడానికి ఆయన చేసిన కృషి ఎందరోకో ఆదర్శనీ యమని ఈ సందర్భంగా రాయలసీమ అంటే రాళ్ళ సీమ కాదు రతనాలసీమని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూ రు జయరాం రైతులతో సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు చేసిన మంచిని రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల దశాబ్దాల కలను సాకారం చేసిన ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఈ సందర్భంగా ఆయనకు రాయ లసీమ రైతులంతా రుణపడి ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు జి కొట్టాల గ్రామ రైతులు మరియు చెరువు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎటపాక వైఎస్ఆర్సిపి రైతు విభాగం అధ్యక్షుడిగా దారా రమేష్ నియామకం

రైతుల సంక్షేమం,పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: దారా రమేష్



**ఎటపాక, ఫిబ్రవరి 03 ( ప్రజాజ్యోతి ) :** ఎటపాక మండల వైఎస్ఆర్సిపి రైతు విభాగం అధ్యక్షుడిగా గౌరీదేవిపేట గ్రామ పంచాయతీకి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు దారా రమేష్ నియమితులయ్యారు. మంగళవారం ఎల్లవరంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.స్థానిక ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతుల మీదుగా దారా రమేష్ తన నియామక ఉత్తర్వులను అందుకున్నారు.పార్టీ బలోపేతానికి మరియు రైతుల సంక్షేమానికి రమేష్ కృషి చేస్తారని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.”పార్టీలో నా కష్టాన్ని గుర్తించి ఈ పదవిని ఇచ్చిన ఎమ్మెల్సీ అనంత బాబుకి, ఇంచార్జ్ ధనలక్ష్మికి,మరియు మండల నాయకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.పార్టీ అప్పగించిన ఈ బాధ్యతను నెరవేరుస్తూ, రాత్రి పగలనక పార్టీ బలోపేతం కోసం శ్రమిస్తాను,” అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ‘మేమున్నాం’ అంటూ భరోసా: పేద కుటుంబానికి కూనవరం టీడీపీ చేయూత





**కూనవరం, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** కష్టం వస్తే కన్నీళ్లు తుడుస్తూ.. ఆపద వస్తే అండగా నిలుస్తూ కూనవరం తెలుగుదేశం పార్టీ నాయకులు మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన ఓ పేద కుటుంబానికి అండగా నిలిచి, మేమున్నామంటూ భరోసా కల్పించారు.కూనవరం పాత బస్టాండ్ సమీపంలో నివాసం ఉంటున్న కృష్ణవేణి గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో పోరాడుతూ ఇటీవల తుదిశ్వాస విడిచారు. కృష్ణవేణి మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడమే కాకుండా, వైద్య ఖర్చులు మరియు అంతిమ సంస్కారాలకు కూడా నిధులు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది.ఈ విషయం తెలుసుకున్న కూనవరం మండల టీడీపీ నాయకులు వెంటనే స్పందించారు.కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతతో ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించారు:డా. జమల్ ఖాన్ (ప్రముఖ ఆయుర్వేద వైద్యులు): రూ. 3,000 అందజేసి తన పెద్ద మనసును చాటుకున్నారు.ఎడవల్లి భాస్కర్ (టీడీపీ మండల అధ్యక్షులు): రూ. 1,000 వ్యక్తిగత ఆర్థిక సహాయం అందించారు.మొత్తం రూ. 4,000 నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి, వారిలో ధైర్యాన్ని నింపారు.ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వరరావు,కూనవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి మాట్లాడుతూ.. “కష్టాల్లో ఉన్న సామాన్య ప్రజలను ఆదుకోవడమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం అని,కూనవరంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబ సభ్యుడిలా అండగా నిలుస్తుంది,” అని పేర్కొన్నారు.నాయకుల ఈ చొరవను చూసి స్థానికులు మరియు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న టీడీపీ నేతల తీరుపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# మీటర్ రీడర్స్ అందరికి సంస్థలో ప్రత్నామ్నాయ ఉపాధి చూపించాలి

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలి

మీటర్ రీడర్స్ ఆందోళనకు ఏఐటీయూసీ సంఘీభావం




**అన్నమయ్య జిల్లా ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విజయవాడ ధర్నా చౌక్ లో గత నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ కు మంగళవారం ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో సంపూర్ణ సంఘీభావం తెలిపారు.రీడర్స్ తో ఏఐటీయూసీ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులు రోడ్డెక్కారాని తెలిపారు. సంస్థ యాజమాన్యం, మంత్రులు మీటర్ రీడర్లకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల కారణంగా తాము ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని మీటర్ రీడర్స్ ఆందోళన చెందుతున్నారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4వేల మంది మీటర్ రీడర్స్ స్మార్ట్ మీటర్ల కారణంగా ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.ప్రత్యా మ్నాయం చూపాలని ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం చేతగానితనం, మోసపూరిత వాగ్దానాలతో అన్ని వర్గాలను మోసం చేసిందని దుయ్యబట్టారు.మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమించాలని అధికారులు రీడర్స్ ఒత్తిడి తీసుకు రాకుండా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్, పట్టణ కార్యదర్శి తిరుమల,గంగులప్ప, ప్రశాంత్, గంగాధర్,హరి ప్రసాద్,వాసుదేవ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసులు,హరి, నారాయణ, వినయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీశైలం కు బయలుదేరిన శివ స్వాములు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** శివ మాల ధరించిన శివ స్వాములు 41 రోజు దీక్ష చేసినప్పుడు ప్రతి ఒక్కరు శ్రీశైలం కు ఇరుముడి కట్టుకొని బయలుదేరి వెళ్తారు అందులో భాగంగానే పామిడి పట్టణంలో ఉన్నటువంటి మాలదరించిన స్వాములు మంగళవారం ఇరుముడి కట్టుకొని శ్రీశైలం కు బలుదేరారు అనంతరం మాల ధరించిన వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి శివమాల ధరిస్తూ శివనామస్మరణతో మా కుటుంబాలు ఎప్పుడు ప్రతి సంవత్సరం మాఘమాసంలోనే ఇరుముడి కట్టుకొని శ్రీశైలం అందులో భాగంగానే శ్రీశైలం వెళ్లి వచ్చినప్పుడు కూడా శివనామస్మరణతో తలుచుకుంటూ నిత్యం భగవంతు నామస్వరతో ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శివమాల ధరించిన స్వాములు భక్తులను పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జీ రామ్ జి ఉపాధి పథకంపై విష ప్రచారం నమ్మొద్దు.

బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయంవెంకయ్య



**చింతూరు ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి జీ రాంజీ గా ప్రకటించిందని ఇది హర్షణీయమని దీనిపై కొన్ని రాజకీయ పార్టీలు విష ప్రచారం చేస్తున్నా యని వాటిని ప్రజలు నమ్మొద్దని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య, బిజెపి చింతూరు మండల మాజీ అధ్యక్షులు దాసరి వెంకట సూర్య రమణారెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. వందరోజుల పనిని 125 రోజులకు ప్రభుత్వం పెంచి రోజుకు ఇస్తున్న కూలికి అదనంగా 50 రూపాయలు పెంచిందని ఇది ఎంతగానో ప్రజలకు ఉపయోగమని పేర్కొన్నారు. వ్యవసాయ సీజన్లో కాకుండా వ్యవసాయం లేని రోజుల్లో 125 రోజుల పని 125 రోజులు పని కల్పిస్తున్నారని, అలాగే ప్రతి 15 రోజులకు ఇస్తున్న వేతనాన్ని, ఏడు రోజులకే ఇచ్చే విధంగా మార్పులు చేస్తూ ప్రతి సంవత్సరం రెండుసార్లు, ఆరు నెలలకు ఒకసారి సోషల్ ఆడిట్ జరిగే విధంగా ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఈ విధమైన మంచి పనిని చెడుగా చేసి ప్రజల్లో మెప్పు పొందాలంటే కుదరదని, అలా విష ప్రచారం చేసే వారికి ప్రజలే బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సారథ్యంలోఎన్డీఏ కూటమి విజయ డంకా మోగిస్తుందని, దీనికి తిరుగులేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కోట్ల వెంకన్న, మహిళా నాయకురాలు జారే బోజ్జమ్మ, శ్యామల లక్ష్మణరావు, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి స్థానిక సంస్థ ఎన్నికల సన్నాహక సమావేశం.. బీఎస్పీ



**ఫిబ్రవరి 03 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ):** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా స్థానిక సంస్థల సన్నాహక సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ, రాష్ట్ర భాయిచార కన్వీనర్ బోయ రవికుమార్ పాల్గొన్నారు . జిల్లా ఇన్చార్జి గాడి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గుడిపి సామేలు ఈ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు స్థానిక సంస్థ ఎన్నికల గురించి మాట్లాడడం జరుగింది . జనవరి 29వ తేదీ జరిగినటువంటి రాష్ట్రస్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశం గురించి వివరిస్తూ గ్రామస్థాయికి బహుజన సమాజ్ పార్టీని తీసుకెళ్లే విధంగా కార్యాచరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ వార్డు, సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, కౌన్సిలర్, ఎన్నికల్లో పార్టీ ఎంత బలంగా ఉంటే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో ఎదురుకోవడానికి బలంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.రామలింగయ్య, బిఎస్ఎఫ్ జోనల్ ఇంచార్జ్ బి.హనుమన్న, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు బంగారప్ప, ఆదోని నియోజకవర్గ అధ్యక్షులు ఫయాజ్, యాకోబు, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు చంద్ర, బాలు, లక్ష్మన్న, అబ్రహం, మాలపల్లి సుధా, గిరి, చిన్న మహదేవ్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఎంజేపీ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

– ప్రిన్సిపాల్ రామమోహన్



**కోవెలకుంట్ల పిబ్రవరి =3 ప్రజా జ్యోతి :** బేతంచెర్ల మండలం గోరుమానుకొండ గ్రామ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ సంక్షేమ గురుకుల పాఠశాల ఓ జూనియర్ కళాశాల ( బాలురు ) ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రామమోహన్ మంగళవారం ఓ ప్రకటన లో తెలిపారు. అయన మాట్లాడుతూ...5 తరగతి ప్రవేశ పరీక్ష బ్యాక్ లాగ్ 6,7,8 తరగతులు, ఇంటర్ ప్రవేశ పరీక్షకు ఫిబ్రవరి 4 నుండి మర్చి 4 వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.పూర్తి వివరాలకు mjpap bcw reis.apcfss.inనుసంప్రదించాలని అయన సూచించారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలోని గిరినగర్-1 అంగన్వాడీ కేంద్రంను మంగళవారం ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బియ్యం,పప్పు, నూనె, పాలు, కోడి గుడ్ల నాణ్యతను పరిశీలించారు. అంగన్వాడీ రికార్డులు, చిన్నారుల హాజరు తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ సిలబస్ అమలు తీరును పర్యవేక్షించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాలతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు వయస్సుకు తగ్గ బరువు ఉండే విధంగా పౌష్టికాహారం అందించాలని చెప్పారు. చిన్నారుల రోజువారీ హాజరును పరిశీలించి, కేంద్రాలకు సరఫరా అయ్యే నిత్యావసర సరుకుల నాణ్యతను పర్యవేక్షించాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ఐసిడిఎస్ అధికారులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ ను సందర్శించిన -ఎంపీడీవో పుల్లయ్య



**నందవరం ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ముగతి ఏపీ మోడల్ స్కూల్ పదవ తరగతి పరీక్షలకు సంబంధించి వందరోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు మోడల్ స్కూల్ ను సందర్శించిన ఎంపీడీవో పుల్లయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులతో పరీక్ష ప్రిపేర్ విధానం గురించి తెలుసుకొని ప్రతి ఒక్కరూ హార్డ్ వర్క్ చేసి ఏ గ్రేడ్ లో మార్కులు తెచ్చుకోవాలని అవగాహన కల్పించాము. సబ్జెక్టు వారిగా వచ్చిన మార్కులను పరిశీలించి జ,ఞ గ్రేడ్ లో వచ్చిన విద్యార్థులు తప్పకుండా వచ్చే వారం నాటికి ౘా గ్రేడ్ చేరుకోవాలని ఆదేశించడమైనది. తర్వాత సబ్జెక్టు టీచర్స్ తో మీటింగ్ తీసుకొని ప్రతిరోజు రెమెడియల్ క్లాసెస్ మరియు సబ్జెక్ట్స్ వారిగా టెస్ట్ కండక్ట్ చేసి జ, ఞ గ్రేడ్ వారిని ౘా గ్రేడ్ కు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చంద్రశేఖర రావు,ముగతి పంచాయతీ కార్యదర్శి రవి చరణ్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పెద్ద పీట

సందు వెంకట రమణ



**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కేంద్ర బడ్జెట్ 2026 గురించి మాట్లాడడం జరిగింది. అందులో భాగంగా జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ 2026 యువశక్తి సంస్కరణల బడ్జెట్ అని, ప్రజల ఆకాంక్షాలు నెరవేర్చడం, సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే విజన్ తో ముందుకు నడుస్తుంది అని అన్నారు, కేంద్ర బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పెద్ద పీట వేసింది రాజధానికి 1128 కోట్లు, వరుసగా తొమ్మిదవసారి కేంద్ర బడ్జెట్ ను ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెడుతూ కొత్త రికార్డు సృష్టించారు, వికసిత్ భారత్ 2047 లక్ష్యం వైపు ప్రయాణిస్తున్న భారత్ ప్రయాణానికి ఇది బలమైన పునాది. రైతుల ఆదాయాన్ని పెంచడం, గ్రామాలను బలోపేతం చేయడం. ఈ బడ్జెట్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు బండి కిరణ్ పట్టణ అధ్యక్షులు బద్రి సుధాకర్, మండల అధ్యక్షులు బొంకూరి రవికుమార్, ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్,జిల్లా ఐటీ కన్వీనర్ అరబోలు వీరేష్, యువ మోర్చా నాయకులు విజయ భాస్కర్,విజయ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డోన్ పట్టణంలో నిషేధితమద్యం ధ్వంసం



**డోన్ ప్రజా జ్యోతి :** ప్రభుత్వ ఆదేశాల మేరకు, అక్రమంగా తయారీ, నిల్వ మరియు రవాణా చేయబడిన నిషేధిత మద్యం నిర్మూలన కార్యక్రమాన్ని డోన్ పట్టణంలో చట్టబద్ధంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాముడు,డోన్ ఎక్సైజ్ సీఐ వరలక్ష్మి, నంద్యాల ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్,డోన్ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సోమశేఖర్, సీఐ ఇంటితాజ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు .డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ కేసులు32 కేసులు 680 లీటర్ల నాటు సారా11 కేసులు 180 క్వార్టర్ మద్యం బాటిళ్లు సుమారు 90 లీటర్లు డోన్ ఎక్సైజ్ స్టేషన్ కేసులు ఐ డి కేసులు 8 కేసులు -- 95 లీటర్ల మద్యం డి పి ఎల్ కేసులు : 44 కేసులు -- 66.25 లీటర్ల ఐ ఎమ్ ఎల్ ఇండియన్ మేడ్ లిక్కర్ అలాగే 8 వాహనాలకు వేలం వేయగా 7 వాహనాలు వేలంపాటలో అమ్ముడు పోయాయి. అధికారుల హెచ్చరిక నిషేధిత మద్యంవల్ల ప్రజారోగ్యం, శాంతి భద్రతలకు ముప్పు ఏర్పడుతున్నందున, అక్రమ మద్యం తయారీ, రవాణా మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.ప్రజలుఅక్రమ మద్యంకార్యకలాపాలపైస మాచారం అందించాలని కోరా రు.

# మహిళా కమిషన్ ను ఆశ్రయించిన మహిళ

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,ఫిబ్రవరి 3 :** మండలంలోని వింజరం గ్రామానికి చెందిన చీమడ బోయిన చిట్టెమ్మ కు ఇద్దరు కుమార్తెలు. తనకున్నటువంటి గొర్రెలను ఇద్దరు కుమార్తెలకు పంచి పెట్టగా,ఇదే గొర్రెల విషయంలో మంగమ్మకు,చిట్టెమ్మకు తలెత్తిన వివాదం లో అదే గ్రామానికి చెందిన గ్రామ పెద్దల పంచాయితీ లో మంగమ్మ కు చిట్టెమ్మ నుంచి కొంత డబ్బు ఇవ్వాల్సిందిగా తీర్పు చెప్పారు.ఆ డబ్బులు ఇప్పించాలని అదే గ్రామానికి చెందిన కరేటి అప్పారావు ను సంప్రదింపులు చేయగా,తనను దూషించాడని,తనను కులం నుంచి బహిష్కరణ చేశారని మంగమ్మ స్థానిక పోలీస్ స్టేషన్ లో గత నెలలో ఫిర్యాదు చేసింది.ఈ విషయం పై మరింత న్యాయం జరుగుటకు ఆమె మహిళా కమిషన్ ను ఆశ్రయించారు. విచారణ నిమిత్తం మంగళవారం వింజరం పంచాయతీ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో ఇరు వర్గాల నుంచి ఆరోపణలు స్వీకరించారు.అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ,గ్రామం అంతా ఒకరికొకరు కలసి కట్టుగా ఉండాలని,మారుతున్న కాలానికి అనుగుణంగా జీవించాలని,సమాజంలో అందరూ సమానంగా జీవించే హక్కు ప్రతీ ఒక్కరికీ ఉందని దాన్ని కాదనే హక్కు ఎవరికీ లేదని,అందరూ కలసి కట్టుగా సంతోషంగా ఉండాలని తహశీల్దార్ రమేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,కుక్కునూరు సబ్ ఇన్స్పెక్టర్ రాజా రెడ్డి,స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





# విద్యార్థి బిందు పై అఘాయిత్యానికి పాల్పడిన కిచక ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి ని శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలి

సిపిఐ డిమాండ్

**పోరుమామిళ్ల అర్బన్ ఫ్రిబవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్ల మండల విద్య శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణం గానే ఇలాంటి ఘటనలు పునరావృత్తం విద్యార్థులకు పాఠాలు చెప్పవలసిన ఉపాధ్యాయుడు మద్యం సేవించి విద్యార్థి బిందు పై వీధి కుక్కల ప్రవర్తించిన. ఉపాధ్యాయుని పై శాశ్వతంగా ఉపాధ్యాయ వృత్తి నుంచి తొలగించాలని సిపిఐ బద్వేల్ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ మండల కార్యదర్శి రవికుమార్ లు జిల్లా అధికారులకు తెలిపారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )పోరుమామిళ్ల సిపిఐ బృందం గా కొండు గారి పల్లె గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల వద్దకు వెళ్లి విద్యార్థికి జరిగిన ఘటనపై విచారించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండల పరిధిలోని కొండు గారి పల్లె హరిజనవాడలో ఉన్న ప్రభుత్వ పాఠశాల కు నిన్న జరిగిన ఘటనపై డి ఈ ఓ షంషుద్దీన్, ఎంఈఓ కొండిశెట్టి ఇరువురు పరివేక్షణ చేయడం జరిగింది. వారితో సిపిఐ గా చర్చించి జరగబోయే రోజుల్లో ఇలాంటి సైకో సుబ్బారెడ్డి ను శాశ్వతంగా ఉపాధ్యాయ వృత్తి నుంచి తొలగించాలని వారు అన్నారు. అలాగే పోరుమామిళ్ల సిఐ, ఎస్ఐ లు కలసి కేసు నమోదు చేయడం జరిగింది కానీ విచారణ కోసం బిందు వారి తల్లిదండ్రులను కడపకు తీసుకెళ్లి డాక్టర్ పర్యవేక్షణలో చేసి వచ్చే రిపోర్టు ఆధారంగా అతనిపై చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. మరోపక్క డి ఈ ఓ షంషుద్దీన్,, ఎంఈఓ కొండిశెట్టి,జిల్లా ఉన్నతాధికారులు నివేదిక ప్రకారం ఏ చర్ల కైనా ముందు ఉంటామని చెప్పడం జరిగింది కానీ ప్రతిరోజు మద్యం సేవించి స్కూల్ కి వెళ్తున్నావు సుబ్బారెడ్డి పనిచేస్తున్న స్కూల్లోకి ఎంఈఓ వెళ్లి, అతన్ని మద్యం సేవించి, స్కూలుకు రా వద్దని మేము ఇవ్వడం, మందలించి ఉంటే ఇలాంటి ఘటన జరిగేవి కావు , ఎంఈఓ లు గతంలో ఒక్కరు ఉన్న బాగా స్కూలు పర్యవేక్షణ చేసేవాళ్లు ఇప్పుడు ఇద్దరు ఉన్న బోర్డు పెట్టుకోవడమే పరిమితం కావడం వలన ఈ సమస్యలు జటిలమవుతున్నాయి. బిందు సమస్యపై డిఇఓ, ఎంఈఓ లు, పోలీస్ అధికారులు, వైద్యులు, అందరూ కూడా తప్పుడు రిపోర్టుకు తావు లేకుండా జరగబోవు రోజుల్లో ఏ ఒక్క ఉపాధ్యాయుడు ఇలాంటి అగైత్యాలకు పాలు పడకుండా ఉండాలంటే ఇలాంటి వారిని వెంటనే సమగ్ర విచారణ చేసి ఉపాధ్యాయ వృత్తి నుంచి తొలగిస్తే వేరొకరు చేయకుండా ఉంటారని ఆ విధమైన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరుమామిళ్ల మండల సమితిగా అధికారులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ, కార్యవర్గ సభ్యులు సనమాల చెన్నయ్య, పిడుగు పేరయ్య, షేక్ మహమ్మద్ హుస్సేన్, బొజ్జ చంద్ర, తదితరులు పాల్గొన్నారు



# అన్నవరంవాగుపైకోటిరూపాయలవ్యయంతో!..డైవర్షన్ బ్రిడ్జ్ పనులకు శ్రీకారం!..

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి) :** ఇటీవల2025 ఆగష్టు సెప్టెంబర్ లో కురిసినభారీ వర్షాలకు గతంలోఉన్న డైవర్షన్ "బ్రిడ్జి కొట్టుకుపోవడంతో,అన్నవరం వాగుపై డైవర్షన్ బ్రిడ్జ్ కి కోటి రూపాయల వ్యయంతో నూతన బ్రిడ్జ్ కి శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెళ్తే పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వరరామచంద్రాపురం మండలం లో అన్నవరం వాగుపై వంతెన లేకపోవ డంతో! సుమారు 40 గ్రామాలకు పైగా,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈవిషయాన్ని తెలుసుకున్న, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి,చొరవతో సుమారు ఒక కోటి రూపాయలవ్యయంతో డైవర్షన్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు మంగళవారం శ్రీకారంచుట్టారు. మండల తెలుగుదేశంపార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆదివాసీ గ్రామాల ప్రజలుఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి డైవర్షన్ బ్రిడ్జ్కు మంజూరు తీసుకువచ్చిన మన శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవికి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి,పాయం రామారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొర్రా నరసింహా రావు,రంపచోడవరం నియోజకవర్గ,బి.సి,సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దార్ధ (సిద్దు)నియోజకవర్గ వాణిజ్య విభాగఅధ్యక్షులు బీరకా సూర్యప్రకాశ్ రావు,మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు సవలం రాజేం ద్ర ప్రసాద్,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గోలి సత్తి బాబు,ఎం.పి.టి.సి,వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, నాయకులు మామిడి రాజు, పెడపెట్ల రాములు,తదితరులు పాల్గొన్నారు.





# సమాన పనికి సమాన వేతనం!..

ఫిబ్రవరి12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి!..

సి.ఐ.టి.యు,పిలుపు!..

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి):**సమానపనికి సమాన వేతనం,చెల్లించాలని,కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల ఫిబ్రవరి 12న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ, సి.ఐ.టి.యు,ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు అందించామని, సి.ఐ.టి.యు,జిల్లా నాయకులు రాజేశ్వరి,మండల కన్వీనర్ గొర్రె రాజు,స్పష్టంచేశారు. మంగళవారం,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరరామచంద్రాపురం, మండలం లో సమ్మె నోటీసులు అందజేశామన్నారు.రేఖపల్లిలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలోఎం.ఈ.ఓ.కు,స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులకు ఈనోటీసులనుజారీ చేశామని తెలిపారు.కార్మికుల,ఉద్యోగుల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వంవ్యవహరి స్తోందని మండిపడ్డారు .ప్రధానంగా ఈ క్రింది డిమాండ్ల సాధన కోసం సమ్మె చేపడుతున్నట్లు వివరించారు. కనీసవేతనం నెలకు కనీసవేతనం 26,000/-రూపాయలు గానిర్ణయించా లని డిమాండ్ చేశారు. సమానపనికి,సమాన వేతనం, కాంట్రాక్ట్ మరియు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని సూచిం చారు.ప్రైవేటీకరణ నిలిపివేత, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణనుతక్షణమే ఆపా లని.పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని. "మిడ్ డే మిల్స్ వర్కర్లు, ఆశా కార్యకర్తలు,విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి,ఉద్యోగుల హక్కుల రక్షణకు ఈసమ్మె అత్యంత దోహాత పడుతుందని పేర్కొన్నారు. సమ్మె విజయవంతానికి ప్రతీ ఒక్కరూ హాక్కుల సాధన కోసం కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు.ఫిబ్రవరి 12న జరిగే ఈ సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరినిఎండగట్టాలని, పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలు వురు సి.ఐ.టి.యు నాయకులు నూతన ముత్తమ్మ, సురేఖ, జ్యోతి,సురేఖ,శైలు,ఆశ వర్కర్స్ మిడ్ డే మీల్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కలుగొట్ల గ్రామంలో కొండమ్మ వాగు చెరువును సందర్శించిన ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి

**రాయలసీమలో నీటి కొరత లేదని క్షేత్రస్థాయిలో వాస్తవాలు వెల్లడించిన ఎమ్మెల్యే బీవీ**





**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):** కలుగొట్ల గ్రామ పరిధిలోని కొండమ్మ వాగు చెరువును ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా చెరువులో నీటి లభ్యత, సాగునీటి వినియోగం, సాగు కార్యకలాపాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమలో నీటి కొరత ఉందని వైసీపీ చేస్తున్న ప్రచారం పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనదే తప్ప వాస్తవాలకు దూరమని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో ఉన్న కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు, లిఫ్ట్ సాగునీటి వ్యవస్థల ద్వారా రైతులకు సరిపడా సాగునీరు అందుబాటులో ఉందని పేర్కొన్నారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వెంటనే పునఃప్రారంభించాల్సిందే అన్న వైసీపీ వాదన, ఇప్పటికే పనిచేస్తున్న పలు సాగునీటి ప్రాజెక్టులను విస్మరించడం తప్ప మరొకటి కాదన్నారు.గత వైసీపీ పాలనలో సాగునీటి పనులను నిలిపివేసి, తరువాత రాజకీయ లాభాల కోసం ఆందోళనలు చేశారని విమర్శించారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ,రూ.12,441 కోట్ల విలువైన సాగునీటి పనులను అమలు చేసి, పునరుద్ధరించి, రైతులకు నీటి భరోసా కల్పించిందని తెలిపారు. ఇది నినాదాల రాజకీయమా లేక క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న నీటిమట్టాలు, సాగు భూములా అన్నది ప్రజలే గమనిస్తున్నారని అన్నారు.ఇది మాటల పోరాటం కాదు ఇది కనిపిస్తున్న నీరు, సాగుతున్న పొలాలు, రైతుల నమ్మకం వర్సెస్ రాజకీయంగా సృష్టించిన కల్పిత సంక్షోభం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, కూటమి నేతలు, స్థానిక టీడీపీ నాయకులు నందవరం నాయకులు ముగతి మాజీ జడ్పీటీసీ ఈరన్న గౌడ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, కలగట్ల గ్రామ నాయకులు కొండన్న, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాడివలస లో ఎమ్మెల్యే కూన రవికుమార్ పర్యటన

**- గ్రామంలో నూతనంగా నిర్మించిన రోడ్డు ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఎమ్మెల్యే కూన**

**- కూటమి నాయకులు , కార్యకర్తలు అందరూ హాజరుకావాలి**

**- సర్పంచ్ తమ్మినైన మణెమ్మ**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తాడివలస గ్రామంలో నేడు ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మన్ కూన రవికుమార్ పర్యటించనున్నారు. పంచాయతీ పరిధిలో గ్రామ ప్రభుత్వ హాస్పిటల్ మీదుగా కావలి వరకు ఏర్పాటు చేసిన తారు రోడ్డు ప్రారంభోత్సవం నేడు జరగనున్నది , ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనున్నారని స్తానిక సర్పంచ్ తమ్మినైన మణెమ్మ తెలిపారు.మండల నాయకులు , కార్యకర్తలు,అభిమానులు అందరూ పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఎస్ లింగం దిన్నె గ్రామంలో పార్వేటా ఉత్సవ మహోత్సవాలు



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి న్యూస్ :** అహోబిల క్షేత్రం నుండి ప్రారంభమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పార్వేట ఉత్సవం మంగళవారం రోజున ఆళ్లగడ్డ మండలం ఎస్ లింగందిన్నె గ్రామానికి చెరుకోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా తాలూకా జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, సోదరులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి,ఇరిగెల రామచంద్రారెడ్డి, ఇరిగెల భరత్ కుమార్ రెడ్డి స్వామివారికి మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు అనంతరం స్వామివారిని దర్శించు కుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇరిగెల కుటుంబానికి అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇరిగెల సూర్యనారాయణ మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న అహోబిల స్వామి పార్వేట ఉత్సవం మన సంస్కృతికి ప్రతీక మన గ్రామానికి విచ్చేసిన స్వామివారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం ఆ నరసింహస్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అలాగే జనసేన పార్టీ ఆశయాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాలని ధర్మాన్ని రక్షించే వారికి దైవ బలం ఎప్పుడూ తోడు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనంతగిరి మండల విద్యా వ్యవస్థ పనితీరుపై విద్యార్థి సంఘం నాయకులతో పాడేరు విద్యాశాఖ డీఈవో రామకృష్ణ సమావేశం.




**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 3. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.:** అల్లూరి సీతా రామరాజు జిల్లా. అనంతగిరి మండలం విద్యా వ్యవస్థ బాగోలేదని ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని విద్యా బోధన సక్రమం జరగడం లేదని అల్లూరి సీతా రామరాజు జిల్లా విద్యార్థి సంఘం నాయకులు విద్యా వ్యవస్థ పనితీరుపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం.పలు పత్రికలలో ఇటీవల కాలంలో కథనాలు రావడంతో పాడేరు డివిజనల్ విద్యాశాఖ డీ.ఈ.ఓ రామకృష్ణ స్పందించి మంగళవారం నాడు అనంతగిరి మండల విద్యాశాఖ కార్యాలయంలో విద్యార్థి సంఘం నాయకులు బూడిద మాధవరావు. మణుగూరు బుజ్జి. చంటి. బుదిడి ఉపేంద్ర. జే.ఏ.సీ నాయకుడు బుద్దు. ప్రజా ప్రతినిధులు అనంతగిరి మండల జడ్పిటిసి గంగరాజు. సిపిఎం నాయకుడు మోసియా. తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్రావు తదితరులతో సమావేశం ఏర్పాటు చేసి మండలంలో జరుగుతున్న విద్యా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరై విద్యార్థిని. విద్యార్థులకు విద్యాబాధన చేయాలని విద్యావ్యవస్థను మెరుగుపరచాలని కోరుతూ అనేక సమస్యలపై ఫిర్యాదు చేశారు. నాయకుల ఫిర్యాదులను. సమస్యలను గౌరవంగా స్వీకరించి ఇకపైనుండి ఎటువంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటానని డీ.ఈ.వో స్పష్టం చేశారు. అదేవిధంగా పైనంపాడు పంచాయితీ కాగువలస ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు మంగళవారం రోజు విధులకు హాజరుకాకుండా ఎగనామం పెట్టి సొంత వ్యాపారులు చేసుకుంటున్నారని సాక్షదారులతో విద్యార్థి సంఘం నాయకులు రామకృష్ణ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారి వెంటనే విచారణ జరిపి విచారణ నివేదిక తక్షణం అందజేయాలని అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి బాలాజీకి ఆదేశించారు తప్పు చేసిన ఉపాధ్యాయులకు ఎట్టి పరిస్థితుల్లో క్షమాపణ ఉండదని శాఖ పరమైన చర్యలు ఉంటాయని డీ.ఈ.వో నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు బాలాజీ. నాగేశ్వరరావు. ప్రజా ప్రతినిధులు. విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు వేగవంతం చేయాలి

**- జిల్లా వ్యవసాయ శాఖా అధికారి కె త్రినాథ స్వామి**




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం కనిమెట్ట , కింతలి , బురిడి కంచరాం రైతు సేవా కేంద్రం పరిధిలో ఈ పంట నమోదు చేస్తున్న విధానాన్ని జిల్లా వ్యవసాయ శాఖా అధికారి కె త్రినాథ స్వామి పరిశీలించారు. గ్రామస్థాయిలో రైతులు సాగుచేస్తున్న వివిధ రకాల పంటల నమోదు ప్రక్రియను నేరుగా పరిశీలించి ,రికార్డుల నిర్వహణ పై అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా వి. ఏ. ఏ లు గ్రామాల్లో రైతులతో సమన్వయం చేసుకుంటూ రకరకాల పంటల వివరాలను సక్రమంగా నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. పంటల విస్తీర్ణం ,పంట రకం,సాగు స్థితి వంటి అంశాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. రబీ పంట కాలం పూర్తవుతున్న నేపద్యంలో ఎటువంటి తప్పులు లేకుండా వేగవంతంగా పంట నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. పంట నమోదు సక్రమంగా జరిగితే రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ది త్వరగా చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రణస్థలం సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ .డి ) వడ్డాది శ్రీనివాస్ రావు , మండల వ్యవసాయాధికారి ఎం శ్రీనివాస బాబు , గ్రామ వ్యవసాయ సహాయకులు కె వెంకటేశ్వర్లు ,జీవన జ్యోతి ,ఎం సంధ్య రైతులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంచి వైద్య శిబిరానికి విశేష స్పందన




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో శ్రీ సత్యసాయి సేవా సమితి మందిరంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ ఆధ్వర్యంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. 102 మందికి పరీక్షలు నిర్వహించగా ,48 మందిని ఉచిత కంటి శస్త్ర చికిత్స కు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీలక్ష్మి , డాక్టర్ రామచంద్ర రావు ( ప్రభుత్వ కంటి వైద్య నిపుణులు), క్యాంపు సీనియర్ మేనేజర్ ఎన్ అప్పల రాజు , కో ఆర్డినేటర్ ఎం సాయికుమార్ , దీపక్ , అనిత , గ్రామస్తులు , సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరి!..నిర్లక్ష్యం వద్దు!..

**వి.ఆర్.పురం పోలీసులు!..**



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి):** హెల్మెట్ తప్పనిసరి,మ్యాజిక్, కార్లకు,సీట్ బెల్ట్,తప్పనిసరిగా,ఉండాలని, నిర్లక్ష్యంచేయకుండా సురక్షిత ప్రయాణానికి కట్టుబడి ఉండాలని, వర రామచంద్రాపురం పోలీసులు సూచించారు. మంగళవారం ధర్మాతాళ్లగూడెం శివారులో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,ఒక్కనిమిషం నిర్లక్ష్యం ఎన్నోకష్టాలు తెచ్చి పెడుతుందని గుర్తు చేశారు. సురక్షిత ప్రయాణం మీకుటుంబంలో ఆనం దాన్ని ఇస్తుందని తెలిపారు.డ్రైవింగ్ లైసెన్సు, వాహన ఇన్సూరెన్స్,కలిగిఉండాలని వివరించారు.ప్రమాదరహిత ప్రయాణం,భద్రతతో కూడిన జీవనం అలవర్చు కోవాలని సూచించారు.మద్యంసేవించి వాహనం నడపడం,విరుద్ధమని హెచ్చరించారు.మొబైల్ ఫోన్ వినియోగం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని సూచించారు.వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పారిశుధ్య పనులు...

**పర్యవేక్షించిన పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్...**



**హోళగుంద, ఫిబ్రవరి 03, ప్రజా జ్యోతి న్యూస్ –** మేజర్ గ్రామపంచాయతీ హోళగుందలోని తేరుబజారు తో పాటు గ్రామంలోని పలు కాలనీలలో సర్పంచ్ చలువాది రంగమ్మ ఆధ్వర్యంలో మేజర్ పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ పంచాయతీ పారిశుధ్య సిబ్బందితో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. ఇటీవల జరిగిన శ్రీ సిద్ధేశ్వర స్వామి మహారథోత్సవం సందర్భంగా తేరుబజారులో పడిన చెత్తను పారిశుధ్యం చేశారు. అదే విధంగా గ్రామంలో డ్రైనేజిలతో పాటు వయా వీధుల్లో చెత్తను పారిశుధ్య కార్మికుల ద్వారా చెత్త ద్వారా సంపద కేంద్రానికి తరలించారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రజా దర్బార్ అర్జీలను తహశీల్దార్‌కు అందజేసిన టీడీపీ నాయకులు



**పోరుమామిళ్ల అర్బన్ ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల మండల కేంద్రంలో ఇటీవల బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన వివిధ సమస్యల అర్జీలను మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు.రితేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన వ్యక్తిగత కార్యదర్శి (గ్రూ) రాజశేఖర్ రెడ్డి, రంగసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ కలిసి తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డిని కలిశారు. ప్రజా దర్బార్‌లో ప్రజలు విన్నవించుకున్న భూ సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మరియు ఇతర పౌర సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను రితేష్ రెడ్డి రాసిన లేఖతో కలిపి తహశీల్దార్‌కు సమర్పించారు.సమగ్ర విచారణ: ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని నాయకులు కోరారు.న్యాయం చేకూర్చాలి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.స్పందన వినతులను స్వీకరించిన తహశీల్దార్, వీటిపై విచారణ జరిపి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సచివాలయం ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు

**మున్సిపల్ కమీషనర్ ప్రసాద్ గౌడ్**

**ఎవరైనా వారి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారిపై సస్పెన్షన్ వేటు తప్పదు**




**డోన్ ప్రజా జ్యోతి :** ప్రభుత్వం ఇచ్చిన సర్వేలను మరియు అధికారుల ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తూ సచివాలయ ఉద్యోగులు వారి పనులను చేయనందుకు, సచివాలయాల్లో మరియు వారికి కేటాయించిన వార్డులలో ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు డోన్ పట్టణంలో 8 మంది సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీలను సస్పెండ్ చేయడం జరిగిందని, ఇకపై ఎవరైనా వారి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారిపై సస్పెన్షన్ వేటు తప్పదని, సస్పెండ్ అయిన వారు వారికి కేటాయించిన సర్వేలను పూర్తి చేసిన ఎడల వారి సస్పెన్షన్ ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవడం జరుగునని, అలాగే ప్రతి సచివాలయంలో మునిసిపాలిటీకి సంబంధించిన ఒక రెగ్యులర్ ఉద్యోగి మరియు ఇద్దరు ఆర్పీలను సహాయార్థం నియమించడం జరిగిందని, ప్రభుత్వం ఇచ్చిన సర్వేలను తప్పక పూర్తి చేసి తీరుతామని మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు.సక్రమంగా పనులు చేయని సచివాలయం ఉద్యోగులకు ఛార్జ్ మెమోలు, షోకాజ్ నోటీసులను పలుమార్లు ఇవ్వడం జరిగిందని మార్పు లేని వారి పై సస్పెన్షన్ వేటు తప్పదని మునిసిపల్ కమిషనర్ హెచ్చరించారు.

# తొలగించిన ఆర్టీసీ గ్యారేజ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



**కనిగిరి ఫిబ్రవరి 3 ప్రజాజ్యోతి :** కనిగిరి ఏపీఎస్ ఆర్టీసీ డిపో గ్యారేజి లో పని చేస్తున్న ఔట్సోరిసింగ్ అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం కార్మికులు ఆర్టీసీ డిపో అధికారులకు మరియు తాసిల్దార్ జయలక్ష్మి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు మాట్లాడుతూ కనిగిరి డిపో నందు గత 10 సంవత్సరాల నుండి అవుట్ సోర్సింగ్ కార్మికులను( స్వీపింగ్, మాపింగ్, వాషింగ్ ) అక్రమంగా తొలగించడం వలన వారి కుటుంబాలు వీదిన పడ్డాయాని డిపో అధికారులు,టెండర్ వేసిన కాంట్రాక్టర్ తో కాకుండా బినామీ కాంట్రాక్టర్ తో కుమ్మక్కై అనేక యేండ్లు గా పనిచేస్తున్న కార్మికుల పొట్ట కొట్టారన్నారు. గత నాలుగు నెలల నుండి ఈ సమస్యను పరిష్కారం చెయ్యడం లో అధికారులు తగిన శ్రద్ద పెట్టడం లేదు అని ఇప్పటికైనా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కాంట్రాక్టర్ మారినప్పుడల్లా కార్మికులను మార్చుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్యారేజ్ తొలగించిన అవుట్ సోర్సింగ్ కార్మికులను పని లోకి తీసుకోవాలని పనిలోకి తీసుకోకపోతే కార్మికులు పోరాటానికి సిద్ధం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ కనిగిరి మండల కన్వీనర్ పి నరేంద్ర అవుట్ సోర్సింగ్ కార్మికులుదేవదాసు, అడివయ్య, గురవయ్య, వేణుగోపాల్, ప్రసాద్, చెన్నారెడ్డి, ఇశ్రాయల్, రామయ్య, శాంతకుమారి, సాలమ్మా, శైలజ,అచ్చమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు .

# తూపాటి బాబ్జి పలకరించిన మురళిరాజు



**ప్రజా జ్యోతి శంకవరం ప్రతినిధి :**ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన తూపాటి బాబ్జి గారు ఇటీవల కాలంలో కాకినాడ లక్ష్మి హాస్పటల్లో ఆపరేషన్ చేయించుకున్నారు ఈ విషయం తెలిసిన వెంటనే లిమురళిరాజు హాస్పిటల్ కి వెళ్లి పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం కోసం డాక్టర్స్ ను సంప్రదించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఉ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఉ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో లక్ష్మి హాస్పిటల్ మేనేజ్మెంట్ పార్ట్నర్ వెంకటనగరం రాంబాబు ,దోమలంక బాబ్జి, సాయి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ దేవత ప్రతిష్ఠ మహోత్సవ గోడపత్రిక విడుదల



**హోళగుంద, ఫిబ్రవరి 03, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో గ్రామ దేవత ప్రతిష్ఠ మహోత్సవ గోడపత్రికను టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈ బి జి గోవింద్ గౌడ్ చేతుల మీదుగా గ్రామస్తులు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంగళవారం టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈ బి జి గోవింద్ గౌడ్ నివాసంలో గజ్జహల్లి గ్రామ సర్పంచ్ తనయుడు గిరిమలయ్య,పూజారి రామలింగ, నాగరాజ స్వామి, శంభులింగ తదితరులు కలిసి గ్రామ దేవత ప్రతిష్ఠ మహోత్సవ పోస్టర్‌ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 20వ తేదీన గజ్జహల్లి గ్రామంలో జరగనున్న ఆలయ ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని వారు కోరారు.

## పరామర్శించిన. మాజి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**కోవెలకుంట్ల పిబ్రవరి =3 ప్రజా జ్యోతి :** బనగానిపల్లె నియోజకవర్గం సంజామల మండలం లోని కమలపూరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచి కుమారుని. పరామర్శించిన కాటసాని రామిరెడ్డినంద్యాల శాంతిరాం హాస్పిటల్ నందు సంజామల మండలం కమలపురి గ్రామ మాజీ సర్పంచ్ తులసిరెడ్డి కుమారుడు అనారోగ్య కారణంతో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని హాస్పిటల్ నందు పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు అక్కడి డాక్టర్ల తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని త్వరగా కొలుకొవాలన్నారు

## ప్రజా దర్బార్ లో వచ్చిన అర్జీలను తాసిల్దార్ల కు అందజేత





**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ నియోజకవర్గం లోని పోరుమామిళ్ల కాశి నాయన మండలాల్లో ఇటీవల బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో వచ్చిన ఫిర్యాదులను రితేష్ రెడ్డి పి ఏ బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి రంగసముద్రం పంచాయతీ ఎంపిటిసి కల్వకూరి రమణ మంగళవారం ఆయన లేఖతో కలిపి వచ్చిన అర్జీలను పోరుమామిళ్ల, కాశినాయన, మండలాల తాసిల్దార్లు చంద్రశేఖర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య లకు అందజేశారు. వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు.

## గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలంలో నియోజకవర్గ యువ నాయకురాలు పర్యటన



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** పామిడి మండలం గజనాంపల్లి గ్రామం సద్దల జయరామి రెడ్డి పెరలాసిస్ జబ్బుతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన ా= కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి , మండల నాయకులు తిప్పారెడ్డి, దేవేంద్ర యాదవ్,నాగేంద్ర, సర్పంచ్ అచ్చన్న, లక్ష్మన్న,పొగరూరు చంద్ర,నారాయణ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి,ఆదిరెడ్డి, బొజ్జిరెడ్డి, దేవనాథ్ మరియు గ్రామం కార్యకర్తలు పాల్గొనటం జరిగింది...

## ఓబులాపురం గ్రామంలో వెలిసిన ఒంటి గ్రామ దేవత పెద్దమ్మ తల్లి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** పామిడి మండలం ఓబులాపురం గ్రామంలో వెలిసిన వంటి గ్రామ దేవత పెద్దమ్మ తల్లి ప్రతిష్టించి మూడు సంవత్సరాలు సందర్భంగా ఘనంగా అమ్మవారిని అలంకరించి గ్రామ ప్రజలకు తీర్థప్రసాదాలు అలాగే భోజన కార్యక్రమాలు పూజారి నక్క పామీరెడ్డి రామాం జనేయులుఏర్పాటు చేయడం జరిగింది

## డైవర్షన్ రాజకీయాలే ధ్యేయంగా కూటమి అరాచక పాలన.

లడ్డూ అసత్య ప్రచారం బట్టబయలవ్వడంతో వైఎస్ఆర్సిపి నేతలపై దాడులు -- ప్రజాస్వామ్యంపై దాడి.

మాజీ మంత్రుల ఇళ్లపై దాడులు, పెట్రోల్ బాంబులు – – పోలీసుల నిస్సహాయతా? లేక రాజకీయ ఆదేశాలా?



**పాలకొల్లు ఫిబ్రవరి 3 ప్రజాజ్యోతి ప్రతినిధి :** రాష్ట్రంలో డైవర్షన్ రాజకీయాలను ఆయుధంగా చేసుకుని, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించాలనే ఉద్దేశంతో నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ బీసీ విభాగం సంయుక్త కార్యదర్శి మామిడి శెట్టి చిట్టిబాబు తీవ్రంగా విమర్శించారు.తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేసిన అసత్య ప్రచారాలు తాజాగా సీబీఐ--సిట్ విచారణలో పూర్తిగా బట్టబయలయ్యాయని ఆయన తెలిపారు.లడ్డూలో జంతువుల కొవ్వు కలపలేదని స్పష్టమైన నివేదిక రావడంతో, ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. ఆ ప్రజా ఆగ్రహాన్ని తట్టుకోలేకే, వైఎస్ఆర్సిపి నాయకులపై దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు.ప్రత్యేకంగా మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ నివాసాలపై తెలుగు దేశం పార్టీ గుండాలు దాడులు చేసి ఆస్తులను ధ్వంసం చేయడం అత్యంత హేయమైన చర్య అని చిట్టిబాబు మండిపడ్డారు.జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులు విసిరి, ఇంటిని ధ్వంసం చేసి దహనం చేయడం రాష్ట్రంలో చట్ట పాలన పూర్తిగా కుప్పకూలినదానికి నిదర్శనం అని ఆయన వ్యాఖ్యానించారు.ఇంత ఘోరమైన ఘటనలు జరుగుతుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం ఏ విధమైన న్యాయ పాలన అని ఆయన ప్రశ్నించారు. దాడులకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, తిరిగి బాధితుడైన అంబటి రాంబాబుపై ఎదురు కేసులు నమోదు చేయడం వెనుక ఉన్న రాజకీయ ఆదేశాలు ఎవరివో రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా తెలుసునన్నారు.లడ్డూ అంశంలో కూటమి ప్రభుత్వం చేసిన తప్పుడు ప్రచారాలు, భక్తుల మనోభావాలతో ఆడుకున్న తీరు, ఇప్పుడు అధికార అహంకారంతో రాజకీయ ప్రత్యర్థులను అణిచివేసే ప్రయత్నాలు -- ఇవన్నీ కలిసి ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర అసహనం పెంచుతున్నాయని చిట్టిబాబు తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే, ఈ అరాచక పాలనకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు.వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులతో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరని, ప్రజల తీర్పు తప్పదని ఆయన హెచ్చరించారు.

## తిరుపతిలో విద్యార్థి సంఘ నాయకులను కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్శిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలి కిడ్నాపర్లను కఠినంగా శిక్షించాలి

డివైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ



**గుంతకల్లు ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** తిరుపతిలో విద్యార్థి సంఘ నాయకులను కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్శిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలి కిడ్నాపర్లను కఠినంగా శిక్షించాలి డివైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర నిరసన కార్యక్ర మం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కసాపురం రమేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్రబాబు, ఏఐవైఎఫ్ మురళీకృష్ణ, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వంశీ లు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని మోహన్ బాబు యూనివర్సిటీ యాజ మాన్యానికి చెందిన గూండాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కు ధర్నాకు వెళుతున్న ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్. అక్బర్ ఎస్.వి. యూనివర్సిటీ నాయకుడు వినోద్ కుమార్పై దాడిచేసి కిడ్నాప్ చేయడాన్ని డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ ఎఫ్,ఏఐవైఎఫ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.ఇంతటి దారు ణానికి పాల్పడిన యూనివర్సి టీని బ్లాక్ లిస్టులో పెట్టాలని, విద్యార్థులకు యూనివర్సిటీ చెల్లించాల్సిన కోట్లాది రూపా యల సొమ్మును తిరిగి చెల్లిం చాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘం నాయ కులపై దారుణానికి పాల్పడినవారిపై కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలి. గతంలో హయ్యర్ ఎడ్యుకేషన్ శాఖ నోటీసులు ఇచ్చి పెనాల్టీ వేసినప్పటికీ ఎటువంటి మార్పు లేదు. విద్యని అందించాల్సిన యూనివర్సిటీ ఇటువంటి నేర ప్రవృత్తిగల వ్యక్తులను వినియోగించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న నేపథ్యంలో యూనివర్సిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలని డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ కమిటీలు డిమాండ్ చేస్తుంది. విద్యార్థులకు రక్షణ కల్పించి వారిని సురక్షితంగా తీసుకురావాలని పోలీసులను కోరుత ్నన్నది ఎస్ఎఫ్ఐ నాయకులు కిషోర్ పవన్ సమీర్ ఏఐఎస్ ఎఫ్ పట్టణ నాయకులు శంకరప్ప వంశీ ప్రవీణ్ ముస్తఫా విరేష్ మల్లేష్ సేవా రాజకుమార్ నాయక్ రోహిత తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎఫ్ స్లిప్పులను ఆన్లైన్ చేయాలి

– జడ్పీ సీఈఓ కు యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి.



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ స్లిప్పులను వెంటనే ఆన్లైన్ చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఓబుళమ్మ కు యుటిఎఫ్ జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. మంగళవారం సాయంత్రం కడపలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో ఓబుళమ్మని కలిసి యుటిఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ జిల్లా పరిషత్, మండల పరిషత్ పరిధిలోని ఉపాధ్యాయులు ప్రతి నెలా తమ వేతనం నుండి మినహాయించి జిల్లా పరిషత్ ప్రావిడెంట్ ఫండ్ కు కాంట్రిబ్యూషన్ ను జమ చేయడం జరుగుతున్నదన్నారు. అయితే జిల్లాలో జిల్లా పరిషత్ వారు ప్రావిడెంట్ ఫండ్ ను పూర్తిస్థాయిలో ఆన్లైన్ చేయకపోవడం మూలాన తమ మినహాయింపులు సక్రమంగా జమ అవుతున్నాయో లేదో తెలుసుకోలేని పరిస్థితి నెలకొని ఉందన్నారు. ఆన్లైన్ స్లిప్పులను కూడా 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు మాత్రమే ఆన్లైన్లో పొందుపరిచారని, దీనివల్ల ఉపాధ్యాయులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ ఖాతాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోలేకపోతున్నారన్నారు. జిల్లా పరిషత్ అధికారులు స్పందించి తక్షణం 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్లిప్పులను ఆన్లైన్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో ఓబులమ్మ మాట్లాడుతూ ప్రావిడెంట్ ఫండ్ స్లిప్పులను ఆన్లైన్ చేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించామని, త్వరలోనే వాటిని ఆన్లైన్లో ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు ఏజాస్ అహ్మద్, గోపీనాథ్,సుబ్బారెడ్డి ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, రామకేశవ, నరసిం హులు, బాబు చెన్నయ్య, మహబూబ్ బాషా,చింతల రాయుడు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం కు బయలుదేరిన శివ స్వాములు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** శివ మాల ధరించిన శివ స్వాములు 41 రోజు దీక్ష చేసినప్పుడు ప్రతి ఒక్కరు శ్రీశైలం కు ఇరుముడి కట్టుకొని బయలుదేరి వెళ్తారు అందులో భాగంగానే పామిడి పట్టణంలో ఉన్నటువంటి మాలదరించిన స్వాములు మంగళవారం ఇరుముడి కట్టుకొని శ్రీశైలం కు బలుదేరారు అనంతరం మాల ధరించిన వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి శివమాల ధరిస్తూ శివనామస్మరణతో మా కుటుంబాలు ఎప్పుడు ప్రతి సంవత్సరం మాఘమాసంలోనే ఇరుముడి కట్టుకొని శ్రీశైలం అందులో భాగంగానే శ్రీశైలం వెళ్లి వచ్చినప్పుడు కూడా శివనామస్మరణతో తలుచుకుంటూ నిత్యం భగవంతు నామస్వరతో ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శివమాల ధరించిన స్వాములు భక్తులను పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సీఐ బాల మధిలేటి ఆధ్వర్యంలో సి.కె.దిన్నె

– ఊటుకూరు సర్కిల్ వద్ద వాహన తనిఖీలు



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 3 :** చింతకొమ్మదిన్నె మండలంలోని ఊటుకూరు సర్కిల్ వద్ద బుధవారం సీఐ బాల మధిలేటి ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను నిలిపివేసి వాటి పత్రాలను పరిశీలించారు.లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ), ఇన్సూరెన్స్ వంటి అవసరమైన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు పోలీసులు సూచనలు చేశారు. రహదారి భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సీఐ బాల మధిలేటి స్పష్టం చేశారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఇటువంటి వాహన తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సీఐ బాల మధిలేటితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ ధ్యేయం

-- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**బుట్టాయగూడెం ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):-** ఏజన్సీ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే రోడ్లు,మౌలిక సదుపాయాల అభివృద్ధి అత్యంత కీలకమని,అందుకే కూటమి ప్రభుత్వం ఏజన్సీ ప్రాంత రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు.మంగళవారం బుట్టాయగూడెం మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బాలరాజు శంకుస్థాపన చేశారు.పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పందిరిమామిడిగూడెం లోని పందిరిమామిడిగూడెం నుండి గుబ్బలమంగమ్మ ఆలయం వరకు సుమారు రూ.3 కోట్ల అంచనా వ్యయంతో అలాగే దొరమామిడిలోని దొరమామిడి నుండి ఆలివేరు వరకు సుమారు రూ.4 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న నూతన బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శంకుస్థాపన చేసి పనులకు శ్రీకారం చుట్టారు.అంతకుముందు అంతర్వేదిగూడెంలోని నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు.ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఆయన అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు తీసుకొచ్చి పోలవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ ధ్యేయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, తీగల గోపాలకృష్ణ, జి.ఎస్. నాయుడు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల ఇసుక అక్రమ దందాపై జనసేన గళం

గుండాల ఇసుక అక్రమ దందాపై జనసేన గళం
పొరుగు రాష్ట్రాలకు ఇసుక తరలింపుపై
కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన జనసేన నేతలు
రాత్రివేళల్లో రహస్యంగా ఇసుక రవాణా జరుగుతోందని ఆరోపణలు
అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి
ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి



**ఎటపాక, ఫిబ్రవరి 03 ( ప్రజాజ్యోతి) :** పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలో సాగుతున్న ఇసుక అక్రమ దందాపై జనసేన పార్టీ మంగళవారం గళమెత్తింది. గుండాల ఇసుక ర్యాంప్ నుండి అధికారికంగా ఇసుకను కొనుగోలు చేస్తున్న కొందరు అక్రమార్కులు, దానిని పక్కదారి పట్టిస్తూ తెలంగాణకు తరలిస్తున్నారని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ ఆరోపించారు.ఈ మేరకు ఆయన తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ బి. సందీప్‌లకు వినతిపత్రం అందజేశారు.ర్యాంప్ నుండి అనుమతులతో ఇసుకను సేకరిస్తున్న కొందరు వ్యక్తులు, ఎటపాక మండల శివారు ప్రాంతాలను తమ అక్రమ నిల్వలకు (డంపింగ్ యార్డులుగా) వాడుకుంటున్నారు.పగలు ఈ ప్రాంతాల్లో ఇసుకను డంప్ చేసి, రాత్రి వేళల్లో రహస్యంగా సరిహద్దులు దాటించి తెలంగాణలోని భద్రాచలానికి తరలిస్తున్నారని గంగాధర్ విమర్శించారు.ఈ అక్రమ రవాణా ద్వారా కొందరు వ్యక్తులు లక్షలాది రూపాయలు వెనకేసుకుంటున్నారని ఆయన మండి పడ్డారు.ఈ సందర్భంగా మారాసు గంగాధర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో అక్రమ రవాణాకు పాల్పడిన వారిని ఇప్పటికే బ్లాక్ లిస్ట్‌లో ఉంచామని, ఇప్పుడు కూడా ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిని శాశ్వతంగా బ్లాక్ లిస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలని చూసే వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేసి, ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా చూడాలని రెవెన్యూ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి గోడేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబటి డ్రామాలు "కల్తీ పాపాన్ని" కప్పెట్టలేవు

హిందువుల మనోభావాలతో ఆడుకున్న వైసీపీకి శిక్ష తప్పదు
పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆగ్రహం



**ఫిబ్రవరి.. 3 ( ప్రజాజ్యోతి/ జీలుగుమిల్లి ) :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ ) పవిత్రతను మంటగలిపి, కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమైన వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదంలో కల్తీ నెయ్యిని వాడిన ఘోరమైన పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకే మాజీ మంత్రి అంబటి రాంబాబు 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.మంగళవారం జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.గత జగన్మోహన్ రెడ్డి పాలనలో డబ్బు సంపాదనే లక్ష్యంగా దేవుడిని కూడా వదలలేదని విమర్శించారు. తిరుమలలో ఒక్క చుక్క స్వచ్ఛమైన పాలు కూడా వాడకుండా, సిండికేట్ పాలతో కృత్రిమ నెయ్యిని తయారు చేసి స్వామివారి కైంకర్యాలకు, ప్రసాదాలకు వాడటం హిందూ జాతిని అవమానించడమేనని అన్నారు.

**అంబటి రాంబాబువి దొంగ ఏడుపులు:** కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ (సిట్ ) ఇచ్చిన నివేదికతో వైసీపీ నేతల బండారం బయటపడుతుందనే భయంతోనే, అంబటి రాంబాబు వంటి వారు లేనిపోని రాద్ధాంతం చేస్తూ ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వంపై బురద జల్లే యత్నం తాము చేసిన మహా అపరాధాలను కప్పిపుచ్చుకోవడానికి, ఆ తప్పులను ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై నెట్టేందుకు వైసీపీ నేతలు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని, వారి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

**పవన్ కళ్యాణ్ గారి బాటలో పోరాటం:**జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు.. హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వైసీపీ దుర్మార్గాన్ని, సిట్ నివేదికలోని నిజాలను గడపగడపకు తీసుకువెళ్తామని స్పష్టం చేశారు.

**హిందువులంతా ఏకం కావాలి:** కలియుగ దైవమైన శ్రీవారి ప్రసాదంలో కల్తీకి పాల్పడిన దోషులకు కఠిన శిక్ష పడే వరకు హిందువులందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు.స్వామివారి పవిత్రతను కాపాడేందుకు, ధర్మాన్ని రక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని చిర్రి బాలరాజు హెచ్చరించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు,తహసీల్దార్ కి వినతిపత్రం ఇచ్చిన - బిజెపి నాయకులు



**దువ్వూరు, ఫిబ్రవరి 03 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ సంజీవ రెడ్డి కి బిజెపి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు ఆరవేటి హరికృష్ణ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన దువ్వూరు మీదుగా ప్రొద్దుటూరు రోడ్డులో రోజుకు వేలాది వాహనాలు, దానిలో భారీ మరియు అతి భారీ వాహనాలు ప్రయాణిస్తున్నాయి. దువ్వూరులో ట్రాఫిక్ ఇబ్బందిగా మారినది. ప్రజల సౌకార్యర్ధం ప్రొద్దుటూరు రోడ్డు హైవే పై గల ఆంజనేయ స్వామి గుడి వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేయుటకు కృషి చెయ్యవలసినదిగా కోరారు. ఇది తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేయుటకు వీలున్నది.అలాగే ప్రొద్దుటూరు రోడ్డు నుండి వాసుదేవపురం మీదుగా గుడిపాడు కరెంటు ఆఫీస్ వరకు పోతున్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చుటకు కృషి చెయ్యవలసినదిగా కోరారు.ఈ రెండు రోడ్ల అభివృద్ధి చెయ్యడం వలన మండల కేంద్రమైన దువ్వూరుకు రింగు రోడ్డు ఏర్పడుతుందని,ఇది దువ్వూరు మండల ప్రజలకు మండల అభివృద్ధికి ఉపయోగ పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె సుబ్బారెడ్డి,అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఏర్వ బాల నాగిరెడ్డి,ప్రధాన కార్యదర్శి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘాలు, సమ్మెలపై నియంత్రణ - కార్మిక స్వేచ్ఛకు సంకెళ్లు

సంక్షేమం పేరుతో ప్రచారం... కార్మికులకు మాత్రం అన్యాయం.



**ఫిబ్రవరి..3 ( ప్రజాజ్యోతి/ పోలవరం ప్రతినిధి) :** జీలుగుమిల్లి--బుట్టాయిగూడెం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓకు మెమోరాండం సమర్పించారు.లేబర్ కోడ్స్ అమలుతో రాబోయే కాలంలో కార్మికులు సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కోల్పోతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కోడ్స్ పేరుతో కార్మికులను రెగ్యులర్ చేయకుండా ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్‌ను ప్రవేశపెట్టడం వల్ల భవిష్యత్తులో పర్మనెంట్ ఉద్యోగాలు ఉండవని తెలిపారు.కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలన్న నిబంధనను అమలు చేయకుండా, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ వంటి సంక్షేమ పథకాలను కాలరాస్తున్నారని విమర్శించారు. ఒకవైపు అందరికీ ఈఎస్ఐ అమలు చేస్తామని చెప్పి, అమలు చేయమంటే మాత్రం వెనక్కి తగ్గడం ప్రభుత్వ బూటకమని మండిపడ్డారు.ఫిబ్రవరి 12వ తేదీన జరగనున్న సమ్మెలో కార్మికులంతా భాగస్వాములు కావాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఈ మంగరాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు, బుట్టాయిగూడెం అంగన్వాడీ లీడర్లు కె. పుష్ప, రామలక్ష్మి, జీలుగుమిల్లి సెక్టార్ లీడర్లు ఊర్ల నాగమణి, తెల్లం ఎస్తేరు, వెంకాయమ్మ, జయలక్ష్మి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ఫిబ్రవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అలాగే తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆశీస్సులతో శివాలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 5 వ సారి శ్రీవారి భక్తులు ప్రొద్దుటూరు నుండి తిరుమలకు పాదయాత్ర పూర్తి చేసి నేడు శ్రీవారి భక్తులతో కలిసి తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని తెలియజేశారు.చిత్రంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,మెట్టుపల్లె రామచంద్రా రెడ్డి దంపతులు, శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి,యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్ తదితరులు వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే బాలరాజు




**బుట్టాయగూడెం ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):–** మండలంలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్లే క్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంగళవారం రామారావు పేట సెంటర్ నుండి కొంత దూరం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సామాన్య ప్రయాణికులతో కలిసి కూర్చున్నారు.బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులతో స్నేహ పూర్వ కంగా మాట్లాడుతూ వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.తరువాత మండలంలోని దొరమామిడిలో గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే బాలరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎమ్మెల్యే స్వయంగా వంటశాలను సందర్శించి,భోజనం తయారు చేసే విధానం, ఉపయోగిస్తున్న నాణ్యత గల పదార్థాలు, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు.అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మధ్యాహ్న భోజన పథక పట్టిక ప్రకారం భోజనం అందుతుందా లేదా అన్న విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూగిరిజన విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యంగా,సమయానికి అందించాలని సూచించారు.పిల్లల ఆరోగ్యం,భవిష్యత్తు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని అన్నారు.ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అన్నారు.ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## గిరిజన కుటుంబాలకు చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ సాయం.




**ముత్తుకూరు, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి) :** చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 37 గిరిజన కుటుంబాలకు మంగళవారం సాయం చేకూరింది. పంటపాలెం గ్రామపంచాయతీ కోడెల మిట్ట గిరిజన కాలనీలో దిత్వా తుఫాన్ కారణంగా గత సంవత్సరం జీవనోపాధి కోల్పోయిన ఈ కుటుంబాలకు స్వచ్ఛంద సంస్థ సర్వే చేసి సుమారు 3000 రూపాయలు విలువ కలిగిన మానవతా వస్తువులను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి తన చేతుల మీదుగా అందజేశారు. స్థానిక అధికార పార్టీ సీనియర్ నాయకులు తిన్నెలపూడి సిద్దు సమక్షంలో ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛంద సంస్థ నిర్వహించింది. ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఫౌండర్ జయలక్ష్మి, కోఆర్డినేటర్ శ్రీనివాసులు, మండల బిజెపి అధ్యక్షుడు సంపత్ రెడ్డి, గ్రామస్తులు తోపాటు స్వచ్ఛంద సంస్థ సిబ్బంది హాజరయ్యారు. అనంతరం బాల్య వివాహాలు నేరము అనే విషయాన్ని తెలియజేస్తూ గిరిజన కుటుంబాల చేత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రాజముద్ర తో కూడిన రైతు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన తాసిల్దార్ క్రాంతి కుమార్, టిడిపి శ్రేణులు



**లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి మండలం, కుర్నూతల గ్రామంలోని సచివాలయము నందు రాజముద్ర తో రైతు ఫోటో వున్నా భూమి పాస్ బుక్కులను కుర్నూతుల అగ్రహారం రైతులకు తాసిల్దార్ క్రాంతి కుమార్, టిడిపి శ్రేణులు అందించడం జరిగినది తాసిల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల పాస్బుక్కుల పంపిణీ కార్యక్రమంలో మొదటి విడతలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు రానటువంటి రైతులు సచివాలయం దగ్గరికి వచ్చి తీసుకోవాల్సిందిగా కోరారు అందుబాటులో లేనటువంటి రైతులు కు మా సిబ్బంది మీ ఇంటి వద్దకే వచ్చి మీ పాస్బుక్కులు అందజేస్తారని తెలియజేశాడు ఎవరికైనా భూ సమస్యలు ఉన్న ఆన్లైన్ సమస్యలు ఉన్న ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేలో సరి చేసుకోవాలని సూచించాడు ఇంకా సమస్యలు ఎవరైనా ఉన్నవారు అర్జీలించి సరిచేసుకోవాలని తెలిపారు.రాజముద్రతో కూడిన రైతు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించిన వారిలోటీడీపీ రాష్ట్ర ముదిరాజ్ సాధికార కమిటీ సభ్యులు మండ్ల రామాంజనేయులు, వైయస్ రమణ, , మాజీ సర్పంచ్ రమణ యోగాంజనేయులు,మోహన్,డి రమణ,పవన్ కుమార్, సగిలి నాగేంద్రబాబు, జె.మోహన్, పవన్ కుమార్, యోగాంజనేయులు, నాగేశ్వర,సుబ్బరాయుడు, గంగయ్య తదితరులు ఉన్నారు.

## సంకల్పయాత్ర కు సంఘీభావం



**ఫిబ్రవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** తనదైన సహజ శైలిలో సంచలనమైన వ్యాఖ్యల తో తరుచూ వార్తల్లో నిలుస్తూ, అభిమానాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా చేతుల్లో చూపించే వ్యక్తి, తనకు నచ్చిన విషయం యేదైనా నిర్మొహమాటంగా బహి రంగంగా మాట్లాడే దమ్మున్న మనిషి, ప్రముఖ నిర్మాత, చలనచిత్ర నటులు బండ్ల గణేష్. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని గత వైసిపి ప్రభుత్వంలో అక్రమ నిర్బంధంపై ఎంతో ఆవేదనకు గురై చంద్రబాబునాయుడు విడుదలై తిరిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా గెలిస్తే తాను కాలినడకన తిరుమలకు వస్తానని శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని మొక్కుకోవడం, భగవంతుడు ఆయన మొర ఆలకించి మన రాష్ట్రానికి పట్టిన చీకట్లను పారద్రోలి అఖండ ప్రజాదరణతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బండ్ల గణేష్ తన మొక్కుబడిని సంకల్పయాత్ర ద్వారా తీర్చుకుంటూ ఆ దేవదేవుని తొలిగడప అయిన కడపజిల్లాలోనికి ప్రవేశించిన శుభసందర్భంగా ఆయనకు శాలువా కప్పి, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి చిత్రపటంతో స్వాగతం పలికి, బాబు తో నేను సైతం అంటూ కరపత్రాలతో సంఘీభావం తెలుపుతూ సనాతన హైందవ ధర్మంలో భగవంతుని అనుగ్రహం కోసం పాదయాత్ర కూడా ఒక ప్రక్రియగా అన్నమయ్య, ఆదిశంకరాచార్యులు లాంటి మహనీయుల్ని ఆదర్శంగా తీసుకుని సాగుతున్న యీ సంకల్పయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకుని ఆ తిరుమలేశుని కరుణాకటాక్షాలు బండ్ల గణేష్ కి, వారి కుటుంబసభ్యులకు, వారి పరివారానికి ఎల్లవేళలా వుండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, ప్రొద్దుటూరు నియోజకవర్గ సిబియన్ ఆర్మీ కో-ఆర్డినేటర్ సిజె.వెంకటసుబ్బయ్య, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, కార్యదర్శులు తాటి సుధాకర్ యాదవ్ తదితరులు సంకల్పయాత్రలో పాల్గొన్నారు.

## కడప జిల్లాలో పలువురు యస్. ఐ లు బదిలీ!

### ఆదేశాలు జారీ చేసిన కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్

**ఫిబ్రవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లాలో పోలీసు శాఖలో పలువురు సబ్‌ఇన్‌స్పెక్టర్లకు బదిలీలు చేపట్టారు. కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పరిపాలనా అవసరాల మేరకు ఈ బదిలీ ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే విధుల్లో చేరాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిసింది. పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఆర్.వి. కొండా రెడ్డి బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, బద్వేల్ అర్బన్‌లో ఉన్న డి. తయర్ హుస్సేన్‌ను వేంపల్లి అర్బన్‌కు మార్చారు. వేంపల్లి అర్బన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎం. రంగారావును బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. యర్రగుంట్ల అర్బన్‌లో ఉన్న పి. హనుమంతును పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్‌కు మార్చారు.వీఆర్, కడపలో ఉన్న ఎం. మధుసూదన్ రెడ్డిని పులివెందుల అర్బన్‌కు, వీఆర్ ఎస్. రామాంజనేయులను యర్రగుంట్ల అర్బన్‌కు, వీఆర్ జి. మధుసూదన్ రెడ్డిని ప్రొద్దుటూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. బద్వేల్ రూరల్‌లో పనిచేస్తున్న టి. సంజీవ రెడ్డిని ప్రొద్దుటూరు మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌కు, ముద్దనూరు అర్బన్‌లో ఉన్న పి. మొయినుద్దీన్‌ను కూడా ప్రొద్దుటూరు మూడో పట్టణానికి మార్చారు.ప్రొద్దుటూరు మూడో పట్టణంలో ఉన్న బి.వి. కృష్ణయ్యను జి.ఆర్. పల్లి పోలీస్ స్టేషన్‌కు, జి.ఆర్. పల్లిలో పనిచేస్తున్న పి. మంజునాథ్‌ను తాళ్లప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. తాళ్లప్రొద్దుటూరులో ఉన్న డి. అనిల్ కుమార్‌ను సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌కు మార్చగా, వీఆర్, కడపలో ఉన్న ఎన్. మధుసూదన్ రెడ్డిని ముద్దనూరు అర్బన్‌కు బదిలీ చేశారు.సిద్దొట్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎం.డి. రఫీని కడప తాలూకా అర్బన్‌కు మార్చారు. అలాగే వీఆర్, కడపలో ఉన్న మహిళా సబ్‌ఇన్‌స్పెక్టర్ పి. హారికను సిద్దొట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ బదిలీలతో జిల్లాలో పోలీసు పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని అధికారులు భావిస్తున్నారు.

## పోస్టల్ శాఖలో అవార్డు అందుకున్న జి రామ్మోహన్..



**కంబదూరు జనవరి 3(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండల పరిధిలోని రాళ్ల అనంతపురం గ్రామంలో బిపిఎం పోస్టల్ శాఖలో విధులు నిర్వహిస్తున్న జి రామ్మోహన్, కు ఆర్ పి ఎల్ ఐ, పి ఎల్ ఐ, ఇన్సూరెన్స్ పాలసీలను అత్యధికంగా చేయించడంతో హిందూపూరం డివిజన్, ధర్మవరం సబ్ డివిజన్, కింద తనకు అవార్డు లభించిందని అన్నారు. హిందూపురం పోస్టల్ కార్యాలయం ఏడి, రవి శేఖర్, రెడ్డి, భాష, ఐపి రాజేష్, వీరి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏడి రవి శేఖర్, మాట్లాడుతూ పోస్టల్ ఇన్సూరెన్స్ భీమా పథకాలను మరింత క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పోస్టల్ శాఖ అధికారులు పాల్గొని రామ్మోహన్ ను అభినందించారు.

## పాలగూడెం శివారులో కోడిపందాలపై పోలీసుల దాడి

### నలుగురు అరెస్ట్ -- మూడు కోళ్లు, రూ.3,200 నగదు స్వాధీనం



**కూనవరం, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం పాలగూడెం గ్రామ శివారులో అక్రమంగా కోడిపందాలు నిర్వహిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది.ఈ సమాచారం మేరకు కూనవరం ఎస్ఐ రామకృష్ణ తన సిబ్బందితో కలిసి సోమవారం సాయంత్రం కోడిపందాలు జరుగుతున్న ప్రదేశంపై ఆకస్మిక దాడి నిర్వహించారు.ఈ దాడిలో నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని, మూడు కోళ్లను మరియు రూ.3,200 నగదును స్వాధీనం చేసుకున్నారు.అక్రమ కోడిపందాలు నిర్వహించిన నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## మడకశిరలో వైయస్ఆర్ సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప ఘాటుగా స్పందన



**మడకశిర, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 3: మడకశిర ఇన్చార్జ్ :** రాష్ట్రంలో జరుగుతున్న తిరుమల లడ్డు వివాదం, వైయస్ఆర్ సీపీ నాయకులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప మడకశిర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పార్టీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి, స్టేషన్ ఎస్ఐ లావణ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈరలక్కప్ప చంద్ర బాబు నాయుడు రాజకీయ స్వలాభం కోసం తిరుమల లడ్డు పై అసత్య ఆరోపణలు చేశారని తీవ్రంగా విమర్శించారు. ప్రధాన వ్యాఖ్యలు: కలియుగ దేవుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు పై కూడా ఆరోపణలు చేయడం చంద్రబాబు దిగజారుడు రాజకీయానికి నిదర్శనం.ఎటువంటి సాక్ష్యాలు లేకుండా ప్రజల మనోభావాలను దెబ్బతీయడం అన్యాయం. సుప్రీం సిట్, సీబీఐ సిట్ నివేదికల్లో జంతువుల కొవ్వు కలపలేదని నిర్ధారణ అయినప్పటికీ కూటమి ప్రభుత్వం నమ్మకపోవడం ప్రజాస్వామ్యానికి అవమానం. అంబటి రాంబాబు, విడుదల రజని, జోగి రమేష్ పై టీడీపీ నాయకులు దాడులు చేయడం దుర్మార్గపు చర్య. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోవడం ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది.హెచ్చరిక: "అధికారులైనా, రాజకీయ నాయకులైనా రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదు" అని ఈరలక్కప్ప ఘాటుగా హెచ్చరించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు: వైసీ గోవర్ధన్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, తిప్పేస్వామి, రంగనాథ్, శేషాద్రి, మల్లికార్జున, సికిందర్, నరసింహామూర్తి తదితరులు.

## కదిలించిన కష్టం...అండగా నిలిచిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్.

### ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ స్ఫూర్తి తో బాధితులకు సాయం అందించిన ట్రస్ట్ అభిమానులు.

### తమ వంతుగా రూ.13వేలు ఆర్థిక సాయం అందించిన ట్రస్ట్ అభిమానులు.




**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 2,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** కుందుర్పి మండల పరిధిలోని బోదపల్లి గ్రామ వాసి శివ అనే యువకుడికి గత ఆరు నెలలుగా తీవ్రమైన ఊపరితిత్తులు వ్యాదితో బాధపడుతున్నాడు,తండ్రి లేని ఈ కుటుంబానికి తల్లే ఇంటికి పెద్దగా,యువకుడి తల్లి మారెక్క రోజూ కూలి పనులు చేస్తూ కుటుంబానికి ఆసరగా ఉంటు ంది.అయితే కొడుకు అనారోగ్యం పాలవ్వడంతో ఆ తల్లి దిక్కుతోచని స్థితిలో పడిపోయింది.పేదరికం ఒకవైపు,ప్రాణాపాయ స్థితిలో ఉన్న కొడుకు ఒక వైపు కనీసం ఆసుపత్రికి వెళ్ళడానికి కూడా రవాణ ఖర్చుల కోసం లేక మరియు మందులు కొనే స్థోమత కూడా లేకపోవడంతో యువకుడు శివ ఇంటి దగ్గరే నరకయాతన అనుభవిస్తున్నాడు.ఆ తల్లి పడుతున్న ఆవేదనను,తన కష్టాన్ని,గమనించి చూసి చలించిన కొందరు యువకులు నియోజకవర్గ వ్యాప్తంగా ఆపద అన్న వారికి తన వంతు కృషి అందించి,మేమున్నాం అంటూ ముందుకు వచ్చే మారు పేరే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్.ఆపద్బాంధవుడు చైర్మన్. బద్దే నాయక్ స్ఫూర్తితో తాము ఉన్నామంటూ భరోసాన్నిచ్చారు.కన్నీరు పెట్టిస్తున్న శివ దీనస్థితిను గమనించిన స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు వెంటనే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు సమాచారం అందించగా,స్పందించిన ట్రస్ట్ అభిమానులు బద్దె నాయక్ స్ఫూర్తితో యువకుడు శివ ప్రాణాలు కాపాడేందుకు పలువురు ముందుకొచ్చి తమ ఉదారతను చాటుకున్నారు.తమ వంతు సాయంగా చందాలు వేసుకుని సుమారు 13,000 /- రూపాయలు నగదును సేకరించి,ఈ మొత్తాన్ని నేరుగా శివ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ క్రమంలో వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్ళాలని ధైర్యం చెబుతూ, ముఖ్యంగా సాయం అందించిన యువకులను చైర్మన్ బద్దె నాయక్ అభినందిస్తూ,ఒక ప్రాణాన్ని కాపాడటం కంటే మి ంచిన సేవా ఏది లేదని,శివ త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,యువత ఇలాంటి ఆపదలో ఉన్న వారికి తోడుగా ఉండాలని,మానవత్వం ఇంకా బ్రతికే ఉందని యువకులే నిరూపించారని వారిని కొనియాడారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అభిమానులు మాట్లాడుతూ, ఆపద అన్న వారికి ట్రస్ట్ చైర్మన్.బద్దె నాయక్ స్ఫూర్తితో నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ట్రస్ట్ సభ్యులు తిప్పేస్వామి, రవి,రాము,రామన్న,పాల్గొన్నారు.

## రెడ్ బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో విధ్వంసం

- లడ్డూ దుష్ప్రచార కుట్ర బెడిసికొట్టడంతో రగిలిపోతున్న కూటమి నేతలు
- రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్న కూటమి
- సుప్రీంకోర్టు సిట్ నివేదికతో స్పష్టమైన జగన్మోహన్ రెడ్డి నైతిక విజయం
- వైకాపా రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) దుంపల రామారావు
- ఇంతటి అరాచక పాలనను రాష్ట్రంలో ఎన్నడూ చూడలేదు
- సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న కూటమి
- ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్షాన్ని భయపెట్టడం తగదు
- వైసిపి రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట గోపాల సత్యన్నారాయణ
- ప్రజాస్వామ్యానికి బదులుగా రెడ్ బుక్ పాలన
- లడ్డూ వివాదంలో వాస్తవాలు వెలుగులోకి వచ్చిన మారని కూటమి నాయకుల వైఖరి
- హిందువుల మనోభావాలను కించపరుస్తున్న చంద్రబాబు
- వైసీపీని అప్రతిష్టపాలు చేయాలన్న ఉద్దేశ్యంతోనే రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు
- తప్పుడు ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్
- రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని పోలీస్ స్టేషన్ లో వినతిపత్రం





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తుందని వైకాపా రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) , వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణ రావు ) అన్నా రు. రాష్ట్రంలో శాంతి భద్రత లు పూర్తిగా క్షీణించాయని , వాటిని పరిరక్షించాల్సిన బా ధ్యత పోలీసులపై ఉందని ఈ నేపథ్యంలో స్తానిక వైఎస్సా ర్సీపీ పార్టీ నాయకులతో కలిసి ఆమదాలవలస పోలీస్ స్టేషన్ లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దుంపల రామారావు మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల లడ్డూ పవిత్రతను దెబ్బతీసేందుకు కూటమి ప్రభుత్వం పన్నిన పన్నాగం బెడిసికొట్టడం తో కూటమి నేతలు రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యను లేవనెత్తా రన్నారు. లడ్డూ ప్రసాదం లో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ నివేదిక ఇవ్వడంతో జగన్మోహన్ రెడ్డి నైతిక విజయం స్పష్టమైందన్నారు. దీంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రాయశ్చిత్త దీక్షలు ,పూజలు చేసిన వైసీపీ నేతలపై దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు.రాష్ట్రంలో అణగారిన వర్గాలుగా పేర్కొనే బీసీల గొంతు నొక్కాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజా ప్రతిఘటన తప్పదని రామారావు హెచ్చరించారు. పాలన చేయలేని ప్రభుత్వం, బాధ్యత గల ప్రతిపక్షం ప్రజా సమస్యలపై గళం ఎత్తితే దాన్ని అణిచివేసే ప్రయత్నాలు చేయడం దారుణమని మండిపడ్డారు.ప్రతిపక్ష నేతల ఇళ్లపై పెట్రోల్ బాంబు దాడులు, ఇళ్లను తగలబెట్టడం వంటి ఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చ తెస్తాయని అన్నారు. ఇలాంటి గూండాగిరి చర్యలను వైసీపీ తీవ్రంగా ఖండిస్తోందని దుంపల రామారావు అన్నారు. ఎన్నో వేల కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములను ,కమర్షియల్ ల్యాండ్ లను గీతం యూనివర్శిటీకి దారాదత్తం చేశారన్నారు. కూటమి చేస్తున్న అరాచకాలకు త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కే.వి.జి. సత్యనారాయణ మాట్లాడుతూ, 1983 నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఇంతటి అరాచక ప్రభుత్వ పాలనను ఎప్పుడూ చూడలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం, తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఎద్దేవా చేశారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్షాన్ని భయపెట్టడం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను దాచలేరని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వైసీపీ నేతలు స్పష్టం చేశారు.అనంతరం వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనకు బదులు రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా కూటమి ప్రభుత్వం అరాచకంగా పాలన సాగిస్తోందని విమర్శించారు. తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహా కూటమి నేతలు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, దర్యాప్తు సంస్థలు కోర్టుకు సమర్పించిన చార్జీషీట్‌లో జంతువుల కొవ్వు కలవలేదని స్పష్టంగా నిర్ధారించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయినప్పటికీ వాస్తవాలు వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా కూటమి నేతలు హిందువుల మనోభావాలను కించపరిచేలా, వైసీపీని అప్రతిష్టపాలు చేసే దురుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ అబద్ధపు ప్రచారానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కూటమున్నేతల అబద్ధపు ఆరోపణలపై , ప్రింటింగ్ సంస్థ వివరాలు లేని ఫెక్సీలు ఏర్పాటు చేసి తప్పుడు ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్జ జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు , ఎంపీపీ కర్నేన నాగేశ్వర రావు , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు, మాజీ డి.సి.సి.బి డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు ,వైసిపి సీనియర్ నాయకులు కోట రమణ , సరుబుజ్జిలి మాజీ పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు చంద్రశేఖర్ , ఆముదాలవలస డి.సి.ఎం.ఎస్ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణ రావు ,పొందూరు ఏ.ఎం.సి మాజీ ఛైర్మెన్ బాడాన సునీల్, బాడాన కృష్ణ , రాణా ప్రతాప్ ,తమ్మినేని వాసు , పెనుబర్తి సర్పంచ్ ప్రతినిధి తమ్మినేని మురళీ ,ఆమదాలవలస ,పొందూరు , బూర్జ ,సరుబుజ్జిలి మండలాల వైఎస్సార్సీపీ సర్పంచులు , ఎంపిటిసిలు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలీ పనుల కోసం వెళ్లి సమస్యలు చిక్కుకున్న వారికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే వైవిఆర్



**గుంతకల్లు ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం లోని నల్లదాసరపల్లి గ్రామానికి చెందిన వాల్మీకి యూత్ 15 మంది తెలంగాణ లోనీ కృష్ణ అనే గ్రామంలో కూలి పనుల కోసం వెళ్లి అక్కడ ఒక చిన్నపా టి విషయంలో పోలీసుల వలయంలో చిక్కుకుని ఇబ్బం ది పడుతున్న విషయాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త మరియు మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి దృష్టికి గ్రామస్తులు సమస్యను తీసుకురాగా తక్షణమే స్పందించిన వెంకటరామిరెడ్డి అక్కడ ఉన్నటువంటి ఎస్పీ తో మాట్లాడి వారిని విడుదల చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం గ్రామ సర్పంచ్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి క్యాంప్ ఆఫీస్ కు వారు చేరుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజక వర్గం యువనేత మంజునాథ్ రెడ్డి ని కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మా వాల్మీకి సోదరులపైన మజీ ఎమ్మెల్యే వైవిఆర్ చూపించి నటువంటి ప్రేమ మేము ఎప్పటికీ మరిచిపోలేమని వారికి మేము రుణపడి ఉంటామని కృతజ్ఞత తెలియజేశారు.

# ఛలో పోతిరెడ్డిపాడు ను విజయవంతం చేయండి.

## కళ్యాణదుర్గంలో వైసీపీ పార్టీ నాయకుల పిలుపు.




**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 3,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకుల సమక్షంలో రాయలసీమ ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన " ఛలో పోతిరెడ్డిపాడు " కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5వ తేదీ (గురువారం) ఉదయం 10:00 గంటలకు నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గంలోని పోతిరెడ్డిపాడు వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.మరియు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి కుమ్మక్కై రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకుంటున్నారు.ఈ ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రాయలసీమ రైతులకు సాగునీరు,ప్రజలకు తాగునీరు అందకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమ హక్కుల సాధన కోసం,ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలనే డిమాండ్‌తో ఈ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు వివరించారు.కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి పార్టీ కార్యకర్తలు,రైతులు,ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయ కులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ,కౌన్సిలర్ తిరుమల వెంకటేశులు,కళ్యాణదుర్గం రూరల్ టౌన్ కన్వీనర్లు,గోళ్ళ సూరి,ఐ.సుధీర్,జిల్లా అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసు లు,జిల్లా కార్యదర్శులు ఎర్రంపల్లి కృష్ణమూర్తి,పోలార్పు నరేష్,వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి బోరంపల్లి రామిరెడ్డి టైలర్ శీను పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూబనపల్లి నాగరాజు,మున్సిపాలిటీ అధ్యక్షులు దొడగట్ట మురళి,తాలూకా వాణిజ్య విభాగం కార్యదర్శి బసవరాజు,వేణు ఆనంద్ గాజుల,అంజి కోటవీధి దేవా,కోట వీధి బాబి,తలారి నరేష్,తదితరులు పాల్గొన్నారు.


# పోలీస్ సంక్షేమానికి పెద్దపీట

## పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం లో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.



**ఫిబ్రవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లాలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలకు ఎటువంటి ఆపద కలిగినా తాను అండగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ హామీ ఇచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాలులోజిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర పోలీస్ డైరీ 2026 ను ఆవిష్కరించిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ పోలీసు సిబ్బందికి ఉపయోగపడే ప్రభుత్వ ఉత్తర్వులు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ మరియు శాఖాపరమైన సంక్షేమ పథకాలపై సమగ్ర సమాచారాన్ని ఈ డైరీ ద్వారా సిబ్బందికి అందజేయడం పై పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులను అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం లో జిల్లా పోలీసులు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకొని ఈ నూతన సంవత్సరం లో కూడా సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వర్తించి, ప్రజలకు విలువైన, నాణ్యమైన సేవలు అందించడం ద్వారా పోలీసు శాఖకు మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, జమ్మలమడుగు డి.ఎస్.పి కె.వెంకటేశ్వర రావు, ఆర్.ఐ సోమశేఖర్ నాయక్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, స్టేట్ కో ఆప్షన్ మెంబర్ షఫీఉల్లా, ఈసీ మెంబర్స్ మాధవీ లత, ఏ్రపిన్ ,మరియు సభ్యులు రామస్వామిరాజు, పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**విద్యుత్తు లైన్లు మరమ్మత్తులు, కండక్టర్ రీప్లేసింగ్ ఇతర మం`మత్తులు చేయుటకు లోలుగు సబ్ స్టేషన్ , పొందూరు సబ్ స్టేషన్స్ పరిధిలో రేపు గురువారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ తెలిపారు. ఈ మేరకు ఆయా సబ్ స్టేషన్ పరిధిలో గల కృష్ణాపురం ఫీడర్, నందివాడ ఫీడర్ బాణం ఫీడర్స్ లో గల బురిడి కంచరం, నందివాడ, నరసాపురం అగ్రహారం, అన్నంపేట, కేసవదాసపురం బాణం, తానేశీ, బాపి రాజుపేట, దల్లిపేట, పుల్లాజీపేట, రాపాక, కోటిపల్లి, ఇల్లయ్యగారి పేట, వి ఆర్ గూడెం,వావిలిపల్లి పేట, కృష్ణాపురం తదితర గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని పేర్కొన్నారు. ఆయా గ్రామాల వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంపై దాడి



**గోపవరం ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన నారా చంద్రబాబు నాయుడు గారి పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత నీచమైనవని, అవి ప్రజాస్వామ్య వ్యవస్థపై చేసిన దాడిగా బద్వేలు మాజీ గ్రాజ సభ్యురాలు బీరం శిరీష రెడ్డి మండిపడ్డారు.ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిపై వ్యక్తిగతంగా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం రాజకీయ అసహనానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. విమర్శల పేరుతో వ్యక్తిగత దూషణలకు దిగడం వైసీపీ నేతల రాజకీయ పతనాన్ని స్పష్టంగా చూపుతోందని అన్నారు.తమ పాలనలో జరిగిన అవినీతి వైఫల్యాలు ప్రజల్లో బహిర్గతమవుతున్న వేళ, వాటి నుంచి దృష్టి మళ్లించేందుకే ఇలాంటి వ్యాఖ్యలకు వైసీపీ నేతలు దిగుతున్నారని ఆమె విమర్శించారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు గారి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రజలు మర్చిపోలేదని గుర్తు చేశారు.ఇలాంటి నీచ రాజకీయాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, అయినప్పటికీ అదే ధోరణి కొనసాగించడం వైసీపీ నేతల అహంకారాన్ని స్పష్టంగా చూపుతోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి గారి పై చేసిన వ్యాఖ్యలకు అంబటి రాంబాబు వెంటనే ప్రజల ముందుకు వచ్చి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.రాజకీయాల్లో హుందాతనం, విలువలు ఉండాలని, వ్యక్తిగత దూషణలతో రాజకీయాలు చేయడం ఇకనైనా మానుకోవాలని వైసీపీ నేతలకు ఆమె హితవు పలికారు

# గుడిబండలో విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ



**మడకశిర, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 3: మడకశిర ఇన్చార్జ్:** ఆంధ్రప్రదేశ్ జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుడిబండ ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రత్యేక కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపాల్ వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీరంగం శ్రీనివాసులు విద్యార్థుల కంటి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. కంటి సమస్యల కారణంగా బోర్డు మీద అక్షరాలు స్పష్టంగా కనిపించని విద్యార్థులను గుర్తించి, వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. 6 నుంచి 18 ఏళ్ల వయస్సు గల విద్యార్థులకు ఆర్బీఎస్కే మొబైల్ టీం ద్వారా ఈ సేవలు అందించబడ్డాయి. వైద్యులు మాట్లాడుతూ, "కంటి ఆరోగ్యం మెరుగుపడితే విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ముందుకు సాగగలరు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతం చేయడం" అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వైద్యుల సేవలను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు.

# కడప కలెక్టర్ ఆధ్వర్యంలో సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం




**ఫిబ్రవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మంగళవారం జిల్లా సచివాలయంలోని సభాభవన్ సమావేశ పు మందిరంలో నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ ప్రోగ్రామ్ / ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్‌కు సంబంధించి "సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం" ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి లాంఛనంగా ప్రారంభించారు. ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ ప్రోగ్రామ్ / ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్‌కు సంబంధించి ఇప్పటివరకు సాధించిన ప్రగతితో పాటు, మరో మూడు నెలల్లో (2026 జనవరి 28 నుండి ఏప్రిల్ 14 వరకు) సాధించాల్సిన లక్ష్యాల సాధనకు "సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం" ద్వారా చేరుకోవాల్సిన లక్ష్యాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి దిశానిర్దేశం చేశారు. ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ ప్రోగ్రామ్ / ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ గురించి, అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ గతంలో ఈ కార్యక్రమంపై చేసిన ప్రసంగాన్ని అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ, ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ పురోగతిలో జాతీయ స్థాయిలో వైఎస్ఆర్ కడప జిల్లా 73.6 శాతంతో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి అధికారిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# గుడిబండ బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ ప్రకటన

దరఖాస్తుల చివరి తేదీ మార్చి 4

ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 12న

ప్రిన్సిపాల్ వరలక్ష్మి సమాచారం



**మడకశిర, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 3: మడకశిర ఇంచార్జ్:** గుడిబండ మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల 2026--27 విద్యాసంవత్సరానికి 5వ తరగతి ప్రవేశ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. వరలక్ష్మి మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల బాలికలకు నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఫిబ్రవరి 4, 2026 నుండి మార్చి 4, 2026 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయి. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 12, 2026న నిర్వహించబడనుంది. ఈ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థినులకు గుడిబండ పాఠశాలలో ప్రవేశం కల్పించబడుతుంది.ప్రిన్సిపాల్ వరలక్ష్మి మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం వెనుకబడిన తరగతుల బాలికలకు విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని వినియోగించుకోవాలి" అని సూచించారు.

# మైదుకూరు ఎమ్మెల్యే చొరవతో సిసి రోడ్డు నిర్మాణం



**ఫిబ్రవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మండల కేంద్రమైన చాపాడు లోనీ కస్తూర్బా గాంధీ ఉన్నత పాఠశాలకు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఈరోజు నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. పాఠశాల అభివృద్ధి కొరకు అడిగిన వెంటనే దాదాపు 8 లక్షల రూపాయల సిమెంట్ రోడ్డు మంజూరు చేసిన శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కి మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి అక్బర్ సలీమ్ అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అక్బర్ వల్లి, రాజోలి బైపీరెడ్డి , కిరణ్, రాహుల్, మస్తాన్,రవి మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుప్రజ ,పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు పాల్గొన్నారు.

# రైతులకు కొరత లేకుండా యూరియా పంపిణీ చేయాలి

మామూళ్ల మత్తులో పడి ప్రైవేట్ దుకాణాలను గాలికి వదిలేసిన అధికారులు



**బ్రహ్మంగారిమఠం– ప్రజా జాతి ఫిబ్రవరి 3 :** బ్రహ్మంగారిమఠం మండలంలోని రైతులకు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులకు రైతులు గురవుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ సచివాలయాలకు వచ్చేటువంటి అరా కొర యూరియా ఐదు ఎకరాలు ఉన్న రైతులకు కూడా ఒక బస్తా తోనే సరిపెట్టడం అనేది సరైనది కాదని, రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇలా అరాకుర యూరియా సరఫరా చేయడం దారుణం అని వారన్నారు. ప్రైవేట్ షాపులలో ఒక యూరియా బస్తా నాలుగు వందల నుండి ఐదు వందల రూపాయలు అమ్మకాలు చేస్తున్న అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని వారన్నారు. సంవత్సరానికి కమిషన్ లతో అధికారులు సైలెంట్ అవుతున్నారని, ప్రవేట్ వ్యక్తులు వారికి ఇష్టం వచ్చిన ధరలకు యూరియా బస్తాలను అమ్మకాలు జరుపుతున్నారు. అలాగే సచివాలయాలకు వచ్చిన యూరియా రాజకీయ ప్రలోభంతో కావలసిన వారికి కావాల్సినంతగా పక్కదారి పడుతుందని వారు అన్నారు. వ్యవసాయ అధికారులు అంచనా ప్రకారం డీడీలు తీయకపోవడంతోనే యూరియా కొరత వస్తుందని, రైతులకు సరిపడా యూరియా అందుబాటులోకి అధికారులు తీసుకురాక పోవడం దారుణమని వారు అన్నారు. ప్రైవేట్ షాపులను బ్రతికించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని వారు అన్నారు. జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని రైతన్నలు ఆదుకోవాలని. లేనిపక్షంలో మండలంలో రైతులతో కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గండి గురయ్య, నరసింహ, అజయ్ లు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారుల పై ఉపాధ్యాయులు తిరుగుబాటు చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు.

పాడేరు విద్యాశాఖ డీ.ఈ.వో హెచ్చరిక.



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 3. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** విధి నిర్వహణలో భాగంగా విద్యా నిబంధనల ప్రకారం మండల విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలను ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షిస్తుంటారని ఆ అధికారం విద్యాశాఖ అధికారులు ఉంటుందని పర్యవేక్షణ. తనిఖీలు సమయంలో కొందరు ఉపాధ్యాయులు తిరుగుబాటు ధోరణితో వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని గతంలో ఏ విధంగా ఉన్నా ప్రస్తుతం మండల విద్యాశాఖ అధికారులు మొదలుకొని ఉపాధ్యాయుల వరకు విధులు సక్రమంగా నిర్వహించాలని విధి నిర్వహణలో నిబంధనలు పాటించకపోయినా ఇష్ట రాజ్యాంగ వ్యవహరించిన కఠినమైన చర్యలు ఉంటాయని డీ.ఈ.ఓ రామకృష్ణ విలేకరుల సమావేశంలో తెలిపారు. పాడేరు డివిజన్ పరిధిలో విద్యా వ్యవస్థను బాగు చేయడం మంచి ఫలితాలను పొందడం నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడం తన విధి నిర్వహణలో ప్రథమ కర్తవ్యం అని డీఈవోఅన్నారు. ఆ దిశగా శాఖపరమైన చర్యలు ఉంటాయని విధి నిర్వహణలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రత్యేకంగా అనంతగిరి మండల విద్య వ్యవస్థ పై దృష్టి సారించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు విద్యార్థి సంఘం నాయకులు. అనేక సమస్యలు తన దృష్టికి తీసుకోవడం జరిగిందని అన్ని సమస్యల పరిష్కారం జరిగే విధంగాచర్యలు తీసుకుంటానని డి.ఇ.ఓ అన్నారు. పర్యవేక్షణ సమయంలో విద్యాశాఖ అధికారులకు ఆటంకపరిచే విధంగా ఎవరైనా ఉపాధ్యాయులు వ్యవహరిస్తే తక్షణమే ఫిర్యాదు చేయాలని ఎం.ఈ.ఓ లకు తెలిపారు. పైనంపాడు పంచాయతీ కాగువలస ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు పనితీరుపై పై విద్యార్థి సంఘం నాయకులుఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారి విచారణ జరిపి సస్పెండ్ చేస్తామని నాయకులకు డి.ఈ.ఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మైదుకూరు పట్టణం కడప రోడ్డులో ఓమ్ని వాహనం లో పేలిన గ్యాస్ సిలిండర్!



**ఫిబ్రవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వాహనానికి గ్యాస్ను నింపే క్రమంలో ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపిన స్థానికులు. దగ్ధమైన వాహనం, రెండు ద్విచక్ర వాహనాలు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం. ఈ ఘటనలో విద్యుత్ వైర్లు సైతం కాలి కింద పడ్డ వైనం. భయాందోళనకు గురైన స్థానికులు. హుటాహుటి సంఘటన స్థలానికి చేరుకున్న అర్బన్ సిఐ రమణారెడ్డి. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి అదుపు చేశారు.

# విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిలప్రియ కుటుంబ సభ్యులు



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి న్యూస్** : ఆళ్లగడ్డ శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట పల్లకి మహోత్సవ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణం పాతూరు వీధికి చెందిన అట్లా హర్షవర్ధన్ రెడ్డి ఆహ్వానం వేరకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు మరియు ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి విందులో పాల్గొనడం జరిగింది.

# స్మార్ట్ కిచెన్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**ఫిబ్రవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : చెన్నూరు మండల పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం కొండపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నిర్వాహణకు సంబంధించి కిచెన్ షెడ్ల నిర్మాణ పనులు చేపడుతున్న ఇంజనీరింగ్ అధికారులకు సెంట్రలైజ్డ్ మోడల్ కిచెన్ షెడ్ నిర్మాణ పనులపై పలు సూచనలు, సలహాలు, అదేశాలిచ్చిన జిల్లా కలెక్టర్. ప్రస్తుతం స్లాబ్ లెవెల్ పూర్తయి, వాల్స్ ప్లాస్టరింగ్ పనుల దశలో వున్న కిచెన్ షెడ్ల నిర్మాణంలో మార్పులు చేర్పులను సూచిస్తూ ఆయా పాఠశాలల ప్రాంగణంలో కిచెన్ షెడ్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్. పాల్గొన్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, ఎస్ఎస్ఏ ఎపిసి ప్రేమంత్ కుమార్, డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, పీఆర్, డ్వామా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, చెన్నూరు తహసీల్దార్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన సోనియాకు ఘనంగా సత్కారం



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి న్యూస్** : ప్రతిభ అనేది ఒకరి సొత్తు కాదని, కష్టపడి చదివితే విజయం వారి బానిసవుతుందని ఆళ్లగడ్డ మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ అన్నారు. స్థానిక శ్రీ శారదా శిల్పకళా మందిరం ఆవరణలో మంగళవారం సాయంత్రం గ్రూప్ 2 పరీక్షలో సెక్షన్ ఆఫీసర్గా ఉద్యోగం సాధించిన ఒక శిల్పకళా మందిరం యజమాని ఎస్ కే భాష కుమార్తె సోనియాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అపూష్ మా సంఘం అధ్యక్షుడు అమీర్ భాష, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు గంగన్న, కాళికామాత ఆలయ చైర్మన్ దురుగడ్డ రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ రహిత సమాచాన్ని నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయం...!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సందేశం

ప్రపంచ క్యాన్సర్ నిర్మూలన దినోత్సవం (ఫిబ్రవరి 4న) సందర్భంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు



**ఫిబ్రవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : ఏ ఒక్కరూ కూడా క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తు జాగ్రతలతో.. క్యాన్సర్ రహిత సమాజాన్ని మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఫిబ్రవరి 4వ తేదీన ప్రపంచ క్యాన్సర్ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆయన ప్రత్యేక వీడియో సందేశాన్నిచ్చారు. సమాజంలో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా దూరం చేసే దిశగా ప్రత్యేక ప్రణాళిక ద్వారా.. ప్రతి కుటుంబాన్ని క్యాన్సర్ రహిత ఆరోగ్య కుటుంబంగా మార్చేదిశగా ముందడుగు వేస్తోందన్నారు. అందులో భాగంగానే బుధవారం జిల్లాలోని అన్ని గ్రామ, పట్టణ స్థాయిలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి కుటుంబానికి వైద్య సిబ్బంది ద్వారా ప్రత్యేక ఆహ్వానాన్ని కూడా అందజేయడం జరిగిందన్నారు.

# ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో పాల్గొన్న వైఎస్.షర్మిల రెడ్డి.


రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఐదుకల్లు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం.

ముఖ్య అతిథిగా హాజరైన ఏపిసిసి.రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా రెడ్డి.

పేదల అభ్యున్నతి పార్టీ కాంగ్రెస్ పార్టీ..వైఎస్.షర్మిల.

గ్రామ్ జీ అక్రమ చట్టం, ఈ చట్టం రద్దుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తాం.

గ్రామ్ జీ చట్టం రాష్టానికి పెనుభారం.



**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 3,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** : నేడు కళ్యాణదుర్గం పట్టణ పరిధిలోని శెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇంచార్జి రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథక పరిరక్షణ యాత్ర పాదయాత్రలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏపీసిసి.రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,ఉపాధిహామీ పథకం అమలు గురించి ఏ ప్రభుత్వ హయాంలో మేలు జరిగిందని ఆమె అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏ గ్రామానికి,ఏ రైతుకు ఏ పని అవసరమో గ్రామసభల ద్వారా తీర్మానం చేసి పనులు చేపట్టి,మేలు చేకూర్చే అవకాశం కల్పించిందని ఆమె పేర్కొన్నారు. అయితే మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును తొలగించి,కొత్తగా విభిజీ రాంజీ అనే నామకరణం చేసి,ఏ పనులు చేయాలో,ఏ పనులు చేయకూడదో కేంద్రమే నిర్ణయం తీసుకుంటుందట అని ఆమె ఎద్దేవా చేస్తూ,వేసవి కాలంలో మంచినీరు,మజ్జిగ ఇచ్చే ఏర్పాటు చేసి కూలీలకు పనులు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకున్నారని ఆమె తెలిపారు.ఉపాధి హామీ పథకం ద్వారా వలస కూలీలను నివారించి,ఉన్న వారిలోనే ఉపాధి కల్పించి,కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలన్న లక్ష్యంతో ఆ రోజు జాతిపిత మహాత్మా గాంధీ పేరిట జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని తెచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆమె వ్యాఖ్యానించారు.అయితే గ్రామీణ స్థాయిలో రైతులకు,శ్రామికులకు వరప్రసాదంగా నిలిచిన ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవలసిన భాధ్యత మన అందరిదని ఆమె గుర్తు చేశారు.ఉపాధి హామీ లేకపోతే గతంలో మాదిరిగా గ్రామాలకు గ్రామాలు ఖాళీ అయి వలస వెళ్ళి,పిల్లలు ఒకచోట,భార్య భర్తలు మరో చోట విడివిడిగా బతకాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు.పేదల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకానికి చట్టం తెచ్చి,దిగ్విజయంగా అమలు పరిచి దేశంలోని ప్రతి కూలికి అండగా నిలిస్తే,ప్రస్తుతం ఆ పథకానికి బీజేపీ పాలకులు నిర్వీర్యం చేసిందని ఆమె దుయ్యబట్టారు.బీజేపీ ప్రభుత్వానికి కార్పొరేట్ సంస్థలపై ఉన్న మమకారం పేద ప్రజలపై ఏమాత్రం కనికరం చూపించడం లేదని ఆమె ఎన్.డి.ఏ కూటమిని నిలదీయడం జరిగింది.క్రమ క్రమంగా ఉపాధి హామీ పథకాన్ని అడ్రెస్స్ లేకుండా ఎత్తేసే వ్యూహ రచనలో ఉన్నట్లుగా ఉందని ఆమె అనుమానం వ్యక్తపరిచారు.10 శాతం ఖర్చు పెట్టడానికి స్తోమత లేని ఏపీ డబుల్ సర్కార్ ఇక 40 శాతం ఖర్చు పెట్టీ ఉపాధి హామీ పథకాన్ని ఎలా అమలు పరుస్తారో చెప్పాలని ఆమె సీఎం చంద్రబాబును రచ్చబండ కార్యక్రమంలో భాగంగా సూటిగా ప్రశ్నించడం జరిగింది.

# కడప--బెంగళూరు రైల్వే లైన్ విషయంలో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రజలను మోసం చేస్తున్నాయి

సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



**రాయచోటి ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి** : ఏళ్లుగా ఈ రైల్వే లైన్ పేరుతో ప్రకటనలు, హామీలు తప్ప వాస్తవ పురోగతి మాత్రం శూన్యం. అధికారంలో ఉన్నవారు నిధులు సాధించడంలో పూర్తిగా విఫలమయ్యారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించే బాధ్యతను వదిలేసి మౌనంగా నిలబడ్డాయి.అన్నమయ్య జిల్లా, రాయచోటి ప్రాంత ప్రజల ప్రయాణ అవసరాలు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత ఈ పార్టీలకు లేదు.వెంటనే కడప--బెంగళూరు రైల్వే లైన్ పనులకు పూర్తి నిధులు కేటాయించి, స్పష్టమైన టైమ్‌బౌండ్ షెడ్యూల్‌ను ప్రకటించాలి.లేకపోతే జిల్లా పునర్వ్యవస్థీకరణ జరిగిన ఈ సమయంలో ప్రజలు తమ అసంతృప్తిని తగిన విధంగా వ్యక్తం చేస్తారని హెచ్చరిస్తున్నాం.

# నేర రహిత సమాజమే లక్ష్యంగా "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని



03.02.2026 మంగళవారం శంఖవరం మండలం శంఖవరం గ్రామంలో చేపటిన ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్, బి. సూర్య అప్పారావుకాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం ప్రజా జ్యోతి విలేఖరి: బి.ఎస్.వి ప్రసాద్కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ.జి బిందు మాధవ్ ఐపీఎస్ వారి ఉత్తర్వుల ప్రకారం ,పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు గారు పల్లె నిద్ర కార్యక్రమాన్ని ది. 03.02.2026 మంగళవారం రాత్రి శంఖవరం మండలం శంఖవరం గ్రామంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. శ్రీహరిబాబు గారు వారి సిబ్బంది హాజరైనారుఈ కార్యక్రమంలో భాగంగా సిఐ బి సూర్య అప్పారావు గారు ప్రజలకు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు,పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, ముఖ్యంగా ఫోక్సో చట్టం గురించి వివరించారుబాల్య వివాహాలు నేరమని వాటిని అడ్డుకోవడంలో గ్రామస్తులు సహకరించాలని సూచించారు సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు రోడ్డు భద్రత -- హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించార జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని చెప్పార ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. పోలీసు-ప్రజల మధ్య నమ్మకం పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని సి.ఐ బి.సూర్య అప్పారావు తెలిపారు.



# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి** : రాయచోటి పట్టణంలో అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.అన్నమయ్య జిల్లా రాయచోటిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విగ్రహ కమిటీ నేతలు,కుల సంఘాలు,టిడిపి ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు.ఎన్నో ఏళ్లుగా ప్రజా సంఘాలు విగ్రహం ఏర్పాటుకు చేస్తున్న ఉద్యమానికి నేటితో తెరదించామని ఆయన తెలిపారు. రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఆయన అన్నారు. విగ్రహాల ఏర్పాటు విషయంలో రాజకీయం చేయడం తగదని వైకాపా నాయకుల ఉద్దేశించి ఆయన విమర్శించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు ఊరు వాడ అన్ని రోడ్లపై పెట్టినప్పుడు భారత దేశ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన నాయకుల విగ్రహాలు ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారని ఆయన ప్రశ్నించారు. రాయచోటిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాట్లు అన్ని వర్గాలకు సంతృప్తి ఇచ్చిందని,గతంలో ఏర్పాటు చేసి ఉంటే తనకు ఈ అవకాశం దొరికేది కాదని ఆయన తెలిపారు.కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ సంక్షేమానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయలసీమ సాగునీటి రంగంలో నవశకం -- కూటమి ప్రభుత్వమే సీమకు శ్రీరామరక్ష!

కూటమి ప్రభుత్వం రాగానే సీమ దశ మారింది!



**రాయచోటి ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి** : రాయచోటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాయలసీమ ప్రాజెక్టులపై గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టిన రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు చారిత్రాత్మక కేటాయింపులు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 19 నెలల్లోనే సీమ ప్రాజెక్టుల కోసం ?8,000 కోట్లు కేటాయింపు. యుద్ధ ప్రాతిపదికన పనులు: ?3,780 కోట్లతో కీలక ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించిన ఘనత చంద్రబాబు గారిది. జగన్ రెడ్డి ద్రోహం: కృష్ణా జలాల విషయంలో సీమ హక్కులను తాకట్టు పెట్టి, 102 ప్రాజెక్టులను రద్దు చేసిన గత ప్రభుత్వం.

విజన్ - 2026: గోదావరి జలాలను మళ్లించి రాయలసీమను శాశ్వతంగా కరువు రహిత ప్రాంతంగా మార్చడమే మా లక్ష్యం.ఎన్టీఆర్ గారు పునాది వేస్తే.. చంద్రబాబు గారు ప్రాజెక్టులను పరుగులు తీయిస్తున్నారు. రాయలసీమ భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం!

## పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

పురపాలక చెత్త సేకరణకు మంజూరైన 6 ఆటోలను ప్రారంభించిన మంత్రి

పురపాలక అధికారులు పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి

రాయచోటిని ఆదర్శ పురపాలకగా తీర్చేందుకు అధికారులు కృషి చేయాలి

ప్రభుత్వ అందించే పథకాలను అధికారులు గడపగడపకు వెళ్ళి ప్రజలకు చేర్చాలి





**రాయచోటి ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.రాయచోటి పురపాలకలో చెత్త సేకరణకు మంజూరైన ఆరు ఆటోలను పూజలు నిర్వహించి,జెండా ఊపి ప్రారంభించారు.పట్టణంలో పారిశుధ్య నిర్మూలనకు అధికారులు కృషి చేయాలన్నారు,రాయచోటిని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయడం జరుగుతుందని,ఆయన తెలిపారు రాష్ట్రంలోని రాయచోటిని ఆదర్శ పురపాలకగా తీర్చిదిద్దేందుకు అధికారులు కూటమి నాయకులు అంతా కలిసి కృషి చేయాలని ఆయన తెలిపారు. ప్రతి వార్డులో ప్రతి గడపకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసి, అర్హులందరికీ అందజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రానున్న ఎన్నికలలోపు ప్రతి వార్డులో త్రాగునీరు,రహదారులు,విద్యుత్తు వంటి సమస్యలు 100% పరిష్కారం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## వైసిపి నుండి టీడీపీలోకి బారీగా చేరికలు

పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమం,అభివృద్ధి,సుపరిపాలనతోనే పార్టీలో చేరిక





**సంబేపల్లి ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి :** రాబోవు రోజుల్లో రాయచోటి నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ కావడం ఖాయం అని అన్నారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.రాయచోటి పట్టణం ఎన్జీవో కాలనీలో నివాసం ఉంటున్న సంబేపల్లి మండలం అడవికమ్మ పల్లె గ్రామానికి చెందిన వైసిపి నేతలు బ్రహ్మానంద రెడ్డి,లక్ష్మీ రెడ్డి మరికొంత మంది ముఖ్య నేతలు కార్యకర్తలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,సీనియర్ టిడిపి నాయకులు నర్సారెడ్డి ల ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలోకి వచ్చిన వారికి కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు మంత్రి రాంప్రసాద్ రెడ్డి.రాబోవు రోజుల్లో సమష్టి కృషితో సంబేపల్లి మండలం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపేందుకు అందరూ కూడా బాధ్యతగా వ్యవహరించాలి.స్థానిక సంస్థలలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కష్టపడాలని వారికి సూచించారు.తమను పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో సంబేపల్లి మండల సీనియర్ టిడిపి నేతలతో కలిసి మండల అభివృద్ధికి,పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు.

# అంబటి రాంబాబు బహిరంగంగా ప్రజల్లోకి వచ్చి క్షమాపణ సీఎం గారికి. చెప్పాలి

**గోపవరం ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్):** రాజకీయాలు ప్రజలు మేలుకోసమే మాట్లాడుకోవాలి అంతేకానీ వ్యక్తిగత దూషణగా ప్రవర్తించకూడదు మీ పార్టీ అధికారంలో కి వచ్చినప్పుడు వాళ్ళు తిట్టడం అధికారం లేకపోతే వీళ్లను తిట్టడం నాయకులకు పద్ధతి కాదు. రాజకీయాలు ప్రజలకు మేలు జరగడానికి వారికి సేవ చేయడానికి ఉపయోగించలే కానీ పెద్ద పెద్ద పదవుల్లో ఉన్న వారిని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వారిని అంతెందుకు ఈరోజు ముఖ్యమంత్రి గారిని. కూడా లెక్కచేయకుండా మీకు ఇష్టం వచ్చినట్లు దూషణలు చేయడం అసహ్యంగా మాట్లాడడం. నువ్వు ఒక మాజీ మంత్రిగా మాట్లాడాల్సిన పద్ధతి కాదు నువ్వు కూడా రాజకీయాల్లో ఉన్నావని మర్చిపోతున్నావు తస్మాత్ జాగ్రత్త ఒక ముఖ్యమంత్రిని లెక్క లేకుండా మాట్లాడుతున్నావ్ సాధారణ ప్రజల పరిస్థితి ఏంటి ఒకసారి గుర్తు తెచ్చుకుంటే అర్థమవుతుంది నువ్వేంటో అని నువ్వు రాజకీయాలు చేసేది నీ నియోజకవర్గానికి ప్రజలకు ఎమ్మెల్యేగా మంచి చేయి మంత్రిగా రాష్ట్రానికి మంచి కార్యక్రమాలు చెయ్యాలి కదా కానీ అవేవీ పట్టించుకోకుండా నీ నియోజకవర్గంలో అందరూ నీలాగే సంపన్నులుగా ఉన్నారని. ఏలాంటి సమస్యలు




నియోజకవర్గ ప్రజలు కు లేవని ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నావు. నీలాంటి నాయకులు రాజకీయాలకు పనికిరారు. నీకు సంస్కారం లేదు ఎదుటివారిని ఎలా గౌరవంచాలో తెలియదు. ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి పై చేసిన వ్యాఖ్యలు తగవు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి గురించి మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బద్వేలు మాజీ మండల అధ్యక్షులు బీరమ్ జయరామిరెడ్డి తెలిపారు.ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిపై వ్యక్తిగతంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. రాజకీయాల్లో విమర్శలు ఉండవచ్చు గానీ, అవి హద్దుల్లో ఉండాలని, వ్యక్తిగత దూషణలు చేయడం రాజకీయ విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు.ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా వైసీపీ తన తప్పులను దాచిపెట్టాలని చూస్తోందని విమర్శించారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు గారి కుటుంబంపై అనుచితంగా మాట్లాడిన సందర్భాలు ప్రజలకు గుర్తున్నాయని తెలిపారు.ప్రజలు ఇప్పటికే ఇలాంటి రాజకీయాలను తిరస్కరించారని, అయినా మార్పు లేకపోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యమంత్రి గారి పై చేసిన వ్యాఖ్యలకు అంబటి రాంబాబు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాజకీయాల్లో ఒకరినొకరు గౌరవించుకోవాలని, హద్దులు దాటకుండా మాట్లాడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి





శ్రీ వీరభద్ర స్వామి ఆశీస్సులతో అన్నమయ్య జిల్లా ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలి

శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అతిథిగా హాజరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి పూర్ణ కంభంతో స్వాగతం పలికి స్వామి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ పర్యవేక్షణ అధికారి రమణారెడ్డి, అర్చకులు

**రాయచోటి ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి :** రాయచోటి పట్టణంలోని సమిష్టి కృషితో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధి తో పాటు ప్రతిష్టకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు. రాయచోటి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి నూతన కార్యవర్గ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ మనోజ్ కుమార్ తో పాటు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస ఆలయ అభివృద్ధి కి కృషి చేయాలని వారు సూచించారు.. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఆలయం వీరభద్ర స్వామి దేవాలయం అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలలోనే నియోజకవర్గంలో అన్ని దేవాలయాల అభివృద్ధికి ,దూపదీప నైవేద్యాలకు దేవాదాయ,టిటిడి ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా ఈనెలలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి సమస్యలు లేకుండా విజయవంతం చేసేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.రాబోవు రోజుల్లో వీరభద్ర స్వామి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నీ నూతన చైర్మన్ మనోజ్ కుమార్ కార్యవర్గ సభ్యులు ఆలయ పర్యవేక్షణ అధికారి రమణారెడ్డి అర్చకులు ఘనంగా సత్కరించి జ్ఞాపకను అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**కోరుట్ల :** నియోజకవర్గంలోని మెట్ పెల్లి మండలం బండ లింగపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్య బోధన విధానం, విద్యార్థుల హాజరు,మధ్యాహ్న భోజన పథకం అమలు,మౌలిక వసతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థుల పాఠ్యంశాల్లోని సెలబస్ ను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారితో పాఠాలు చదివించి వారి భోదన స్థితి గతులను ప్రత్యేకంగా పరిశీలించారు.పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాక్షించారు.పదవ తరగతి మ్యాథ్స్ సబ్జెక్టు నోట్ బుక్‌లను పరిశీలించారు. గణితం విషయంలో పిల్లలు కొంచెం వెనుకంజలో ఉన్నారని ఇంకా పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని,పదో తరగతి పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ఏమి అవ్వాలని ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకొని చదువుకుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేసి ప్రోత్సాహించారు.అనంతరం ఎంపీపీఎస్ పాఠశాలలోని 3వ తరగతి ఎఫ్ ఎల్ ఎన్ పై పలు ప్రశ్నలు అడిగారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల



సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వాడాలి, వంటకాల కోసం గ్యాస్ సిలిండర్ లను ఉపయోగించే విధంగా చూడాలి, ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు సకాలంలో చేయాలి. ప్రభుత్వ మెను ప్రకారం రోజువారి వంటకాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందే విధంగా సంబంధిత శాఖలు సమన్వయం చేసుకో వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్,జిల్లా విద్యాధికారి కె.రాము, ఎంఈవో చంద్ర శేఖర్,మండల తహసిల్దార్ నీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,